





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం 21, సెప్టెంబర్ 2025


- ఇష్టమైతే కొను, లేకపోతే పో..
- కస్టమర్ల పై వ్యాపారస్తులు జులుమ్
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వైనం..
- వినియోగదారుల హక్కుల పై కళ్లెం వేస్తున్న వ్యాపారులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు




# అంతా మా ఇష్టం

2 లో..

**అశ్వారావుపేట, ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) :** వినియోగదారులను గౌరవించాల్సిన బాధ్యతను మరిచిన అశ్వారావుపేటలోని కొందరు వ్యాపారస్తులు తమ వైఖరితో ప్రజల ఆగ్రహానికి గురవుతున్నారు. షాపులలో బిల్లుల జారీపై ప్రశ్నిస్తే కస్టమర్లను అవమానించడమే కాకుండా, ఇష్టమైతే కొను, లేకపోతే పో అనే ధోరణితో వ్యవహరిస్తున్నారు. ఇది కేవలం వినియోగదారుల హక్కుల్ని కించపరచడం మాత్రమే కాదు, ప్రభుత్వ ఆదాయానికి కూడా భారీ నష్టం కలిగించే చర్య.

**- వినియోగదారుడిపై వ్యాపారస్తుడి దురుసు ప్రవర్తన:** అశ్వారావుపేటలో ఓ వినియోగదారుడు స్థానికంగా ఉన్న ఒక షాప్‌కు తనకు అవసరమైన వస్తువు కొనుగోలు చేయడానికి వెళ్లాడు. వ్యాపారస్తుడు చెప్పిన ధర చెల్లించిన తర్వాత, బిల్లు ఇవ్వమని అడిగాడు. అందుకు వ్యాపారస్తుడు నిరాకరించాడు. అక్కడితో ఆగకుండా, కోపంతో, ఇష్టమైతే తీసుకో, లేకపోతే వెళ్ళిపో అంటూ దురుసుగా ప్రవర్తించాడు.

రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్ అంబేద్కర్‌కు

# అవమానం

- అంబేద్కర్ విగ్రహం కనిపించకుండా ఆర్అండ్బి స్థలంలో భారీ కట్టుబడులు
- ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలు
- పట్టించుకోని అధికారులు





2 లో..


## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత




2 లో..

## మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు

- చదువుతోనే సమాజంలో మార్పు
- టీనేజ్ వయస్కులు తస్మాత్ జాగ్రత్త
- విద్యార్థులతో కలిసి విందు భోజనం
- విజయవంతమైన సదస్సు





2 లో..

## మట్టి మాఫియాకు అడ్డుకట్ట

మట్టిటిప్పర్లు లను సీజ్ చేసిన మైనింగ్ అధికారులు




2 లో..

# మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు





**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** చదువు మాత్రమే సమాజాన్ని మార్చగలదని భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ బి శివ నాయక్ అన్నారు. చర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం చర్ల మండల యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదకద్రవ్యాల వినియోగం పట్ల సమాజంపై దుష్ప్రభావం– విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయమూర్తి శివ నాయక్ పాల్గొన్నారు. ఆయనకు స్థానిక గురుదేవ్ విద్యాలయం స్కౌట్ విభాగం విద్యార్థులు గాడ్ ఆఫ్ హానర్ తో స్వాగతం పలికారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్న ఈ సదస్సులో జడ్జి శివ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు టీనేజ్ లో ఎటువంటి చెడు ఆకర్షణలకు లోను కాకుండా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల భౌతికంగా, మానసికంగా ఎన్నో సమస్యలు ఏర్పడతాయని, వాటికి అలవాటు పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి చక్కగా చదువుకొని ఉన్నత స్థితికి రావాలని విద్యార్థినీ విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలోనే చదువుకున్నానని, ఎన్ సి సి క్యాడెట్ గా ప్రభుత్వం ఉంది రాజ్ పురస్కార్ పొందానన్నారు. ఎన్ సి సి లో చెప్పినట్లుగానే చదువుతోపాటు సమాజానికి తమ వంతు సేవ చేయాలన్నారు. ఏజెన్సీ యువత ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి సదస్సును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కళాశాలలో సరైన తాగునీటి వసతి లేదని కళాశాల ప్రిన్సిపల్ నరేంద్రబాబు జడ్జికి తెలుపగా త్వరలోనే తాగునీటి వసతి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

**–సన్మార్గంలో నడిపేది ఉపాధ్యాయుడే..... సిఐ రాజు వర్మ**

పాఠశాలల్లో ఉత్తమమైన క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పి భావి భారత పౌరులను తయారు చేసేది ఉపాధ్యాయుడేనని చర్ల సిఐ రాజు వర్మ అన్నారు. తమ గురువులు నేర్పిన క్రమశిక్షణ తమను ఈ స్థాయిలో నిలబెట్టిందన్నారు. తల్లిదండ్రులు, గురువులు చదువుతోపాటు సంస్కారం క్రమశిక్షణ నేర్పితే తప్పటడుగులు వేసే అవకాశమే ఉండదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎనిమిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉన్న కాలం విద్యార్థులకు గోల్డెన్ అవర్ అని ఆ కాలంలోనే విద్యార్థుల భవిష్యత్తు నిర్ణయించబడుతుందన్నారు. మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా చక్కగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సొంత ఊరికి వన్నె తేవాలని కోరారు. చదువు విషయంలో తమ సహాయం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు డాక్టర్ దివ్య నయన, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ నగేష్ లు మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే దుష్ప్రభావాలు, అనర్థాల గురించి వివరించారు. హెరాయిన్, కొకైన్,గంజాయి వంటి మాదక ద్రవ్యాలతో పాటుగా ఈ మధ్యకాలంలో కొందరు బిల్లలు పాఠశాల స్థాయి నుండే మత్తు కలిగించే టైర్ పంక్చర్ సొల్యూషన్, పెన్ను గీతలను చెరిపే ఎరేజర్ లిక్విడ్ లను వినియోగిస్తూ మత్తుకు బానిసలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలకు నిరంతరం కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా మత్తుకు బానిసైన వారిలో మార్పు తేవచ్చు అని తెలిపారు.

**–నిర్వహణ భేష్**

చర్ల మండల యూత్ బేనర్ లో మాదకద్రవ్యాల వినియోగం, అనర్థాలపై అవగాహన సదస్సు విజయవంతం అయ్యేందుకు కృషిచేసిన కొట్టె నవీన్, మద్ది లక్ష్మీనరసింహారెడ్డి, బొబ్బిల్లపాటి రవి కిరణ్, పరిటాల సంతోష్, గోగిక రామ లక్ష్మణ్, శివరాజు కృష్ణ కిషోర్, చర్ల యూత్ ఐకాన్ బోరా పెద్దిరెడ్డి లను అతిధులు అభినందించారు. ముమ్ముందు మండలంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని, తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

**–విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జడ్జి, అధికారులు**

సదస్సుకు అది నుండి సహకారం అందిస్తున్న తేగడ గ్రామానికి చెందిన ఐశ్వర్య మహిళా శక్తి సంఘం సభ్యులు స్వయంగా వండి వట్టించిన శాఖాహార భోజనాన్ని జడ్జి శివ నాయక్, చర్ల పోలీస్ అధికారులు విద్యార్థులతో కలిసి కూర్చొని వారితో ముచ్చటించుకుంటూ తిన్నారు. ఎటువంటి భేషజాలు లేకుండా అధికారులు తమతో కలసి భోజనం చేయడం పట్ల విద్యార్థులు మహదానందం పొందారు. భోజన సమయంలోనే వారు న్యాయమూర్తిని భవిష్యత్తు విద్య అవకాశాలపై సలహాలు అడిగారు. భోజనానంతరం ఐశ్వర్య మహిళా శక్తి సభ్యులతో ముచ్చటించిన జడ్జి వారికి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకటరమణ, న్యాయవాదులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, గురుదేవ్ విద్యాలయం అకాడమిక్ కోఆర్డినేటర్లు ఎంవి సుబ్రహ్మణ్యం, జి శ్రీనివాస్, ఉపాధ్యాయినులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

# అంతా మా ఇష్టం..

ఈ ఘటనతో బాధితుడు స్థానిక మీడియాకు తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ఇలాంటి వ్యవహారాలు కేవలం వినియోగదారుల హక్కులను ఉల్లంఘించడం కాదు, ప్రజలను అవమానించే చర్యలు, అని ఆయన అన్నారు.

**– బిల్లులు లేకుండా వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులు**

అశ్వారావుపేటలో కొన్ని వ్యాపారాలు జి.ఎస్.టీ. బిల్లులు జారీ చేయకుండా వినియోగదారులపై ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నాయని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కేవలం ఫిర్యాదు వచ్చినప్పుడు మాత్రమే వస్తారా? లేకపోతే వారు తమ బాధ్యతలు స్వతహాగా నిర్వర్తించరా? అంటూ ప్రశ్నిస్తున్నారు. స్థానిక ప్రజల అభిప్రాయం ప్రకారం, ఇప్పటివరకు అశ్వారావుపేటలో జి.ఎస్.టీ. బిల్లులు జారీ చేయకున్న వ్యాపారస్తులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కొంతమంది వ్యాపారస్తులు జి.ఎస్.టీ. బిల్లులు ఇచ్చే బదులుగా ప్రజలను తప్పుగా నమ్మించి వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఈ పరిస్థితిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**–వాస్తవం ఏమిటి? తక్షణ చర్యలు అవసరం:**

ఒక్క రోజులో లక్షల్లో, కోట్లలో వ్యాపారం జరుగుతున్న అశ్వారావుపేట పట్టణంలో ఎంతమంది వ్యాపారస్తులు నిజంగా జిఎస్టి బిల్లు ఇస్తున్నారన్నది ఓపెన్ సీక్రెట్. ఇది ప్రభుత్వానికి తెలియదా? లేక తెలిసినా కళ్ళుమూసుకుందామన్న ధోరణా? జిఎస్టి బిల్లులు జారీ చేయకుండానే ఇటు వినియోగదారులకు, అటు ప్రభుత్వానికి టోపీ పెడుతున్న కొందరు వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవడం అత్యవసరం. సంబంధిత అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లను శనివారం బోనకల్ పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని లక్ష్మీపురం రెవిన్యూ గ్రామంలోని ఎర్రమట్టి గుట్టల నుండి నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారన్న సమాచారంతో స్థానిక ఎస్సై పొదిలి వెంకన్న తన సిబ్బందితో కలిసి వెళ్లి అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న మూడు టిప్పర్లను స్వాధీనం చేసుకొని వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. మట్టి లోడుతో ఉన్న టిప్పర్ పై చర్యల కోసం మైనింగ్ శాఖ అధికారులకు సమాచారం అందించామని, మరో రెండు టిప్పర్లపై ఈ–చలాన్లు విధించినట్లు ఎస్సై తెలిపారు. సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారుల అనుమతులు లేకుండా మట్టిని టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# మట్టి మాఫియాకు అడ్డుకట్ట




**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** మండల పరిధిలోని తనికెళ్ళ గ్రామం సమీపంలోని ముక్కిడి గుట్టల నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఐదు లారీలను శనివారం మైనింగ్ అధికారులు సీజ్ చేశారు. కొనిజర్ల మండలం లో అధికార పార్టీ నాయకుడి అండదండలతో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల పేరుతో జెసిబి లు పెట్టి గత కొన్ని రోజులుగా వందలాది ట్రాక్టర్లు ట్రిప్పర్లతో అక్రమ మట్టితోలకాలు చేపట్టారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మట్టి తోలుతున్నామంటూ ప్రైవేటు ప్లాట్లకు తోలుతూ లక్షలాది రూపాయలు అధికార పార్టీ నాయకులు జేబులు నింపుకుంటున్నారు. పిల్లి పాలు తాగుతూ నన్నెవరూ చూడటం లేదని స%శీ%దాగా ఈ వ్యవహారం సాగటం పట్ల ప్రజలంతా ఒకంతకు విస్మరణకి గురి అవుతున్నారు. దీంతో అక్రమ మట్టితోలకాలతో వందల సంవత్సరాల నాటి గుట్టలు కనుమరుగవుతున్నాయని స్థానికులు మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో శనివారం మైనింగ్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమ మట్టి తోలకాలు నిర్వహిస్తున్న ఐదు టిప్పర్లను పట్టు కొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి అవమానం

**వైరా రూరల్(సూర్య న్యూస్):–** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల బతుకులు మార్చిన మహనీయులు ఆనాడు హరిజనులకు మూతికి ముంత మూతికి చీపిరి, బతుకుతున్న తరుణంలో మానవ రూపంలో వచ్చిన ఓ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆ మహనీయుడు రాజ్యాంగం రాసి ఎన్నో జాతులకు సమాజంలో సమ సమాజంగా బతికే విధంగా రాజ్యాంగం రాసి ప్రతి ఒక్కరికి జీవించే హక్కు కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వైరా మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన ఉన్న విగ్రహానికి అవమానపరిచే విధంగా, కొందరు అధికారులు రాజకీయ నాయకులు ప్రోత్బలంతో, అంబేద్కర్ విగ్రహం కనిపించకుండా ఆర్ అండ్ బి స్థలంలో భారీ కట్టుబడులు నిర్వహించడం పట్ల గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా విగ్రహానికి ఆనుకొని అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే అధికారులకు కంటికి కనిపించడం లేదా అని ప్రజలు పలు కుల సంఘ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఈ కట్టుబడులను చేపట్టే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పలు కుల సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ కి అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రాలు అందజేసిన వారి మాటను స్థానిక అధికారులు పట్టించుకోకుండా అక్రమ కట్టడాలు కట్టేవారికి వంత పలకటం గమనార్ధం. ఏది ఏమైనా బడుగు బలహీన వర్గాల జీవితాల మార్చిన మహనీయుడికి ఇంతటి అవమానం జరిగిన అధికారులు ఎందుకు స్పందించడం లేదని కాలనీవాసులు పలు సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఇది ఇలానే కొనసాగితే పలు కుల సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు చేపడతామని ప్రజల వ్యక్తం చేస్తున్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్ డే వేడుకలు

**-విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి**
**-ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య,**
**-టేకులపల్లి ప్రిన్సిపల్ బి సులోచన రాణి**






**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై చిన్నపయ్య ప్రారంభోత్సవ ఉపన్యాసం చేస్తూ ఏజెన్సీ ప్రాంతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఇల్లందులో ఉన్న డిగ్రీ కళాశాలలో ఉన్న ప్రతి వనరును విద్యార్థి అనువనున్న వినియోగించు కోవాలని"విద్య అనేది కేవలం పాఠ్యాంశాల పరిమితిలో ఉండకూడదని, ఇటువంటి ఫ్రెషర్స్ పార్టీలు విద్యార్థులలో ఐక్యతను పెంపొందించి, ఉన్నతమైన జీవితానికి వేదికలుగా మారతాయి. ఈ కళాశాలలో లభించే ప్రతి వనరును విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకోవాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడంలో మీ పాత్ర అత్యంత కీలకం" అని , ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో జూనియర్ సీనియర్ విద్యార్థుల మధ్య స్నేహము, సోదర భావం సామాజిక బాధ్యత వంటి మానవీయ విలువలు ఏర్పడాలని ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల ఉన్నత జీవితానికి వేదిక కావాలని వేదిక కావాలని ఈ కళాశాలలో ఉన్న ప్రతి వనరును విద్యార్థి అనువనున్న వినియోగించుకొని ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ జూనియర్ కళాశాల టేకులపల్లి ప్రిన్సిపల్ బి సులోచన రాణి మాట్లాడుతూ "కళాశాల అనేది ఒక బృందం, ఒక కుటుంబమని, అనుభవం, అత్యున్నత అర్హతలు గల అధ్యాపక బృందంను వినియోగించుకొని మీరు మీ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మీరు సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాగాలని, తల్లిదండ్రుల కలలకు ప్రతిరూపమైన మీరు నైపుణ్యాలను పెంపొందించుకొని దేశాభివృద్ధికి ఉపయోగపడాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీనివాస్ అడ్డిగ మాట్లాడుతూ ప్రతి విద్యార్థులలో బయటకు కనిపించని విభిన్న నైపుణ్యాలు ఉన్నప్పటికీ వాటిని ఉపయోగించుకునే క్రమంలో అతి తక్కువ సమయంలో పొందే సంతోషానికి ప్రాధాన్యత ఇవ్వడం వలన సమయం, జీవితం వృధా అవుతున్నాయని, కావున ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయాలతో కూడిన లక్ష్యాలను ఎంచుకొని దాన్ని పొందడం కోసం చేసే ప్రయత్నంలో అనేక ఇబ్బందులు గురైనప్పటికీ ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడు లభించే సంతోషం వెలకట్టలేనిదని,"మీరు సమాజం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుండి విలువైన విషయాలను నేర్చుకొని సమాజాభివృద్ధికి దోహదం చేయాలి" అని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. అనంతరం విద్యార్థుల పాటలు, డాన్సులతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి ప్రభాకర్, డాక్టర్ బి శ్రీదేవి,డాక్టర్ బి నాగేశ్వర్ రావు ,పి కృష్ణవేణి, డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, డాక్టర్ జి శేఖర్, టి రాజు, బి సరిత, టి సురేందర్, ఎస్ ఈశ్వర్, డి వెంకటేశ్వర్లు, టి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ సుబ్రహ్మణ్యం ఆగ్రో ఏజెన్సీ ఆధ్వర్యంలోవిద్యార్థులకు

## బ్యాగులు నోటుబుక్స్ పంపిణీ





అశ్వాపురం, సూర్య(మేజర్‌న్యూస్) మండలపరిధిలో మొండికుంట మెయిన్ రోడ్ లోని శ్రీ సుబ్రహ్మణ్య ఆగ్రో ఏజెన్సీస్ ప్రొప్రైటర్ సోమ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కుమారుడు డాక్టర్ నితీష్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతం అయినటువంటి వెంకటాపురం గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలలో 80 మంది విద్యార్థిని స్పీక్ కంపెనీ వారి సౌజన్యంతో ఉచితంగా నోటు బుక్స్, బ్యాగులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సోమ వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు పలు సూచనలు చేసారు. ప్రతి ఒక్కరూ విద్య పట్ల నిర్లక్ష్యం వహించకుండా చదువులో ముందుండాలని, అలానే చదువుతోపాటు వ్యాయామం ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. ప్రాథమిక దశలోనే విద్యలు పటుత్వం సాధిస్తే భవిష్యత్ తరంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పీక్ కంపెనీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, కూసుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, సోమా నితీష్ రెడ్డి, మడకం శరత్, నరేష్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్ఓ ప్లాంట్ కు మరమ్మత్తులు చేయించి విద్యార్థుల దాహార్తిని తీర్చండి

**- నాలుగు నెలలుగా విద్యార్థులు అల్లాడుతున్న పట్టించుకోరా...**
**- పాఠశాలకు ఫెన్సింగ్ లేకపోవడంతో విద్యార్థులపై కోతులు దాడులు చేస్తున్నాయి**



**- పాఠశాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్**

చండ్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)–చండ్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరమత్తులకు గురైన ఆర్ఓ ప్లాంట్ కు మరమ్మత్తులు చేయించి విద్యార్థుల దాహార్తిని తీర్చాలని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. శనివారం చండ్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు సందర్శించి పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించారు. ముఖ్యంగా పాఠశాలలో తాగేందుకు డ్రింకింగ్ వాటర్ లేక బోరు నీళ్లు తాగి పిల్లలు దగ్గులు, జలుబులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రూ 25 వేల రూపాయలు వెచ్చించితే ఆర్ఓ ప్లాంట్ వినియోగంలోకి వస్తుందని తద్వారా పాఠశాలలో ఉన్న విద్యార్థులందరికీ స్వచ్ఛమైన డ్రింకింగ్ వాటర్ అందజేయవచ్చన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులపై దృష్టి సారించడం లేదని స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. అలాగే పాఠశాలలో డైనింగ్ హాల్ అసంపూర్తిగా నిర్మించి వదిలేయడం వల్ల విద్యార్థులు ఆరు బయట కూర్చుని భోజనం చేస్తున్నారని అలాంటి సమయంలో కోతులు వారిపై దాడి చేసి విద్యార్థులను గాయపరుస్తున్నాయన్నారు. కావున వెంటనే పాఠశాలకు సోలార్ పెన్సింగ్, అలాగే విద్యార్థులు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ ను పూర్తి చేయాలని. ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను వెంటనే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు.

## సిపిఐ జాతీయ మహాసభలకు తొమ్మిది మంది ప్రతినిధులు

**-కేంద్రపరిధిలోని జిల్లా సమస్యలను తీర్మానంగా ప్రవేశపెడతాం**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఈ నెల 21 నుంచి ఐదు రోజులపాటు పంజాబ్ రాష్ట్రంలోని చండీఘర్లో జరగనున్న సిపిఐ జాతీయ మహాసభలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి తొమ్మిది మందికి అవకాశం లబించించి. ఎంపికైన ప్రతినిధులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, నరాటి ప్రసాద్, సారెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, దేవరకొండ శంకర్ శనివారం చండీఘర్కు బయలుదేరివెళ్లారు, రాష్ట్ర పార్టీ కోటానుంచి కొత్తగూడెంకు చెందిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రతినిధిగా పాల్గొననున్నారు. ఈ సందర్బంగా జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ రాష్ట్రంలోని కోల్బెల్ట్ ప్రాంతాల్లో ప్రతిపాదనలో వున్న నూతన బొగ్గుగనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అదేవిధంగా మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీపథకం, వన్ ఆఫ్ సెవెంటీ చట్టం అమలు, కార్మిక చట్టాల, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, గ్రామీణ ప్రాతంలో గిరిజన, గిరిజనేత పేదల భూ సమస్యలు, విమానాశ్రయం, జిల్లాలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు వంటి వాటిపై జిల్లా తరుపున తీర్మానం ప్రవేశపెడతామని తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన రేగా కాంతారావు

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–మండలపరిధిలో పలు గ్రామాల్లో అనారోగ్యంతో మరణించిన, ఆరోగ్యం బాగోలేక విశ్రాంతి తీసుకుంటున్న కుటుంబాలను బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు రేగాకాంతారావు శనివారం పరామర్శించారు. మిట్టగూడెం గ్రామంలో క్యాన్సర్ వ్యాధితో మరణించిన కోర్స మంగయ్య, అదే గ్రామంలో గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకున్న పాండు సతీష్ లను, మల్లెలమడుగు గ్రామంలో మండ్రు నరసింహారావు, కొండా తిరుపతయ్య సతీమణి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,మండల పార్టీ నాయకులు కోర్సా దుర్గారావు,చావా రాఘవులు,గుంపేనా శ్రీను,కోడి గంగన్న,మిట్టకంటి సురేందర్ రెడ్డి బిసి సెల్ అధ్యక్షులు చల్లా రాజేష్,మామిళ్ళ రాంబాబు,తూము చిన్న రాఘవులు,మామిడి శ్రీను,లకావత్ రామారావు,ఈసంపల్లి పున్నారావు,చుంచు వెంకన్న,తాటి భద్రం,తోకల రమేష్,రెడ్డి రాజుల శ్రీకాంత్,బోల్లా రాము,బాబురవు బేతం నవీన్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

- తీరక్క రంగుల పూలను పేర్చి ౧ బతుకమ్మ ఆడి పాడిన విద్యార్థులు
- తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఆడి పాడిన విద్యార్థినిలు ఉపాధ్యాయులు
- చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెయింట్ జోసెఫ్ పాఠశాలలో వేడుకలు




**చంద్రుగొండ,సూర్య (మేజర్‌న్యూస్)**–తెలంగాణ తొలి పండుగ బతుకమ్మ పండుగను పునస్కరించుకొని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర తొలి పండుగ దసరా పండుగను పునస్కరించుకొని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. అందులో భాగంగా శనివారం అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు అర్థం అయ్యే రీతిలో ఉపాధ్యాయులు బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు అర్థమయ్యేలా తెలియజేశారు. అలాగే తీరోక్క రంగుల పూలతో ప్రత్యేకంగా బతుకమ్మలను పేర్చి విద్యార్థినీలు, ఉపాధ్యాయినీలు, బతుకమ్మల ముందు ఆటపాటలకు ఆడి పాడారు. అనంతరం స్థానికంగా ఉన్న చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ముందస్తు బతుకమ్మ పండుగ సందర్భంగా విద్యార్థినీలు ఉపాధ్యాయులు విద్యార్థులు పండుగ శోభ ఉట్టిపడేలా వస్త్రధారణలు వేసుకుని పాల్గొన్నారు. బతుకమ్మ సంబరాలు నిర్వహించిన పాఠశాలలు చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చంద్రుగొండ సెయింట్ జోసెఫ్ పాఠశాల, అంబేద్కర్ కాలిని ప్రాథమిక పాఠశాల, తిప్పనపల్లి ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, ఇమ్మడి రామయ్య బంజర ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో, సంబరాలు నిర్వహించారు.



# నియోజకవర్గ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**–ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్**



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – పవిత్రమైన బతుకమ్మ పండుగ నేడు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమవుతున్న సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ మాట్లాడుతూ మహిళలు ఎంతో ఇష్టంతో పూలను పేర్చి గౌరమ్మను తీర్చి కోరిన కోరికలు ఫలించాలనే నమ్మకంతో ఈపండుగను ఎంతో పవిత్రంగా భావించి జరుపుకుంటారని పేర్కొన్నారు. పువ్వులను పూజించే ఈపండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. బతుకమ్మలను పేర్చేందుకు ఎక్కువగా తంగేడుపూలను ఉపయోగిస్తారని, అందుకుగాను తంగేడు పువ్వును రాష్ట్రపువ్వుగా ప్రకటించి బతుకమ్మ ప్రాధాన్యతను తెలంగాణ సంస్కృతి సంప్రదాయ ఆచార వ్యవహారాలను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచానికి చాటి చెప్పారన్నారని, అటువంటి తెలంగాణకు ప్రత్యేకమైన బతుకమ్మ పండుగను మన ఆడబిడ్డలు ఎంతో ఆనందోత్సవాల నడుమ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆకాంక్షించారు.

# డ్రోన్ వినియోగంపై అవగాహనా కార్యక్రమం



అశ్వారావుపేటటౌన్,సూర్య (మేజర్‌న్యూస్)– పట్టణపరిధిలోని వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ జె. హేమంత కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యవసాయ డ్రోన్లు, డ్రోన్ పైలెట్‌గా ఉద్యోగ అవకాశాల గురించి శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాయికిరణ్ డ్రోన్ పైలెట్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు డ్రోన్ ల వల్ల ఉపయోగాలని అలాగే వివిధ రంగాల్లో ఎలా ఉపయోగిస్తున్నారని తెలియజేశారు. భవిష్యత్తులో విద్యార్థులను డ్రోన్ వ్యాపారవేత్తలుగా తయారు చేయడానికి కావలసిన నైపుణ్యాలను కల్పించి కళాశాలలోని పత్తి, వరి పంటలలో పిచికారి చేసి విద్యార్థులకు నేరుగా చూపించారు. అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత కుమార్ పాల్గొని విద్యార్థులు డ్రోన్ వలన లాభాలని విశ్లేషించి భవిష్యత్తులో మంచి రంగాలలో స్థిరపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ నాగాంజలి, డాక్టర్. నీలిమ, డి.స్రవంతి, డాక్టర్ రవికుమార్, డాక్టర్ జెమిమ పాల్గొని విద్యార్థులకు సూచనలను ఇచ్చారు.



# మునగ తోటను సందర్శించిన పంట సాగుపై రైతును అడిగి తెలుసుకున్న జిల్లా



కలెక్టర్ అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని నెల్లిపాక పంచాయితీ నెల్లిపాక గ్రామంలో రైతు ముంద్రు నాగసుధీర్ కు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఇచ్చిన మునగ తోటను రిటైర్డ్ ఐఏఎస్ వివో ఎస్ఎస్ ఆర్ డి ఎల్ వి సుబ్బారావు, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డిఆర్ డి వో విద్యాచందన, ట్రైనీ కలెక్టర్ తృనాల్ శ్రేష్ఠ స్సనివారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతును మునగ పంటసాగుపై పళ్ళు వివరాలు అడిగి దీనివల్ల రైతుకు దిగుబడి ఏ విధంగా ఉంటుందని, మునగకాయతోపాటు, మునగ ఆకులు మార్కెట్లో విక్రయించడం వల్ల వచ్చే ఆదాయాన్ని వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోఅశ్వాపురం ఎంపీడీఓ రవీంద్ర ప్రసాద్, ఎంపీవో ముత్యాలరావు,ఏపివో సీతారామయ్య, నెల్లిపాక సెక్రటరీ వెంకటేశ్వర్లు, రైతులు విరమచినేని రాజశేఖర్, ముంద్రు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి విద్యాలయంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

గుండాల, సూర్య (మేజర్‌న్యూస్)–మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంలో కరస్పాండెంట్ తాటిపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలలో విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ పూలతో రంగురంగుల బతకమ్మలను పేర్చి పాటలు పాడుకుంటూ బతుకమ్మ ఆట ఆడారు.ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాలయం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# హైకోర్టు ఉత్తర్వులతో నిలిచిపోయిన పెట్రోల్ బంక్ నిర్మాణ పనులు..

**–హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో స్థానిక గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా గ్రామ సభలు నిర్వహించకుండా చేపడుతున్న పెట్రోల్ బంకు నిర్మాణ పనులను శనివారం నిలిపివేశారు. హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన అనంతరం కూడ నిర్మాణ పనులను పూర్తిగా నిలిపివేయకుండా పనులను కొనసాగించడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్య ధోరణిని తిప్పి కొట్టే క్రమంలో ప్రయత్నాలు కొనసాగించే దిశలో గ్రామ పెద్దలు, గ్రామ యువత, నడుము బిగించి స్థానిక అధికారులను కలసి హైకోర్టు ఉత్తర్వుల కాపీను స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డికి, తాసిల్దార్ భగవాన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి రవీంద్రారెడ్డి లకు జనసేన పార్టీ మండల అధ్యక్షులు షేక్ రహీం, గ్రామ పెద్దలు అత్యం వెంకటేశ్వరరావు, బి ఆర్ ఎస్ నాయకులు రావు జోగేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం,స్థానిక యువకులు అందజేశారు. బస్టాండ్ ప్రాంగణంలో ఇప్పటివరకు నిర్మాణం చేపట్టిన పెట్రోల్ బంకు పనులను పూర్తిగా తొలగించాలని అధికారులను కోరారు.



సూర్య
ఆదివారం 21 సెప్టెంబర్ 2025

# ప్రగతి విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**– వివిధ ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు**




**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:**
మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంలో శనివారం నాడు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు దసరా సెలవుల నేపథ్యంలో ఒకరోజు ముందుగానే మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ బతుకమ్మ వేడుకలను ఘనంగానిర్వహించారు. అశ్వయుజ మాసంలో వచ్చే బతుకమ్మ దసరా పండుగకు తొమ్మిది రోజుల ముందుగా నిర్వహించే పూల బతుకమ్మ ఎంగిలిపూల బతుకమ్మ బొడ్డెమ్మఆమె గౌరీ దేవి, బతుకమ్మను, (ఏడు రోజులు జరుపుకునే ఈ బతుకమ్మ పండుగ) శనివారం నాడు ఘనంగా ప్రగతి విద్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యాలయము కరస్పాండెంట్ కొక్కిరేణి సీతారాములు విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ సంతోషంగా బతుకమ్మను వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాలయంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనగా, ఇంకా మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులకు ముందుగానే బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ దసరా పండుగ సందర్భంగా ఈ సెలవుల్లో విద్యార్థులందరూ ఇంటిదగ్గర జాగ్రత్తగా ఉండి మంచిగా చదువుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమ కట్టడాలపై వైరా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**వైరా రూరల్(సూర్య న్యూస్):–**



భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహం కనిపించకుండా అక్రమ కట్టడాలు కట్టిన సంఘటన వైరాలో చోటుచేసుకుంది. ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ 14వ వార్డు ఇందిరానగర్ కాలనీలో యువత బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మాణం చేపట్టారు. ఈ క్రమంలో ఆ కాలనీకి చెందిన విద్యుత్ సంబంధించిన అధికారి ఆర్ అండ్ బి స్థలంలో అక్రమ కట్టడాలు నిర్మాణం చేపట్టారని దీంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఉంచకపోవడంతో అంబేద్కర్ విగ్రహానికి అవమానం జరిగిందని వైరా పోలీస్ స్టేషన్లో కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. అక్రమ కట్టడాలు చేపట్టిన అధికారిపై చర్యలు తీసుకోవాలని బి.ఆర్ అంబేద్కర్ గౌరవాన్ని కాపాడాలని వారు ఆ ఫిర్యాదులు పేర్కొన్నారు. అక్రమ కట్టడాల వెనుక మున్సిపాలిటీ అధికారుల హస్తం ఉందని వారు ఆరోపిస్తున్నారు.

## ఖమ్మం జిల్లా ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన పువ్వాడ



ఖమ్మం (సూర్య బ్యూరో):
తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలిచిందని,పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతి సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతున్నదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.రేపు ఆదివారం నుండి ప్రారంభమవుతున్న ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఓట్ చోరీ పై రాహుల్ గాంధీ కి తోడుగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ మద్దతు.. వేజండ్ల

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**



జిల్లా కేంద్రంలోని 316 మరియు 317 బూత్ లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీద్ బాయ్,కోఇంచార్జ్ లు భవ్య కే.ఆర్.రోషి కుశాల్ జైస్వాల్ ఆదేశానుసారం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఓట్లు చోరీ అనే కార్యక్రమాన్ని శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు.జిల్లా యువజన సంఘం అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ అధ్యక్షతన డివిజన్ లో వున్న ప్రతి ఇంటికి వెళ్ళి ఓట్ చోరీ అంశంపై ప్రజలకు వివరించారు.ప్రజల నుంచి సంతకాలు సేకరించారు.ఈసందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ మాట్లాడుతూ ఓట్ చోరీ పై ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీనీ కేంద్ర ప్రభుత్వం అడ్డగిస్తుందని,నిరసిస్తూ తామంతా రాహుల్ గాంధీ వెంట అండగా ఉన్నామనీ ఉద్ఘాటించారు.

దొంగ హామీలు,దొంగ ఓట్లతో గద్దెనెక్కిన మోడీ ప్రతి ఏటా యువతకు 2,కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తుందని విమర్శించారు.మోడీ సర్కార్ ఈసీ కుమ్మక్కై దేశ ప్రజల ఓట్లను దొంగిలించడం సిగ్గుచేటని గద్దేనెక్కటానికి ఎంత కైన దిగజారుతారని ఆయన మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్స్ బెజ్జం బలగంగాధర్,ఆదర్శ నాయుడు,ఖమ్మం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఖైజర్ చల్లగుండ్ల సాయితేజ, ఆకాష్.జిల్లా సోషల్ మీడియా కో ఆర్డనేటర్ బెల్లం సాయి తేజ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డనేటర్ దేనేష్ నాయుడు 27వ డివిజన్ SC సెల్ అధ్యక్షులు పులి ఉపేందర్ సేవాదళ్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జానీ ఖమ్మం నియోజకవర్గ అధ్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్ యూత్ కాంగ్రెస్ నాయకులు సంపత్, అఖిల్, ప్రవీణ్, మధు, ప్రశాంత్, శివ పాల్గొన్నారు..

# ప్రభుత్వ కాలేజీలో చదవడం అదృష్టం

**– రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట దయానంద్**

**–ఘనంగా ప్రభుత్వ కళాశాలలో ఫ్రెషర్ డే వేడుకలు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుబల్లి మండలం విద్యా, వైద్య రంగాలకు నిలయమని అన్నారు. ప్రభుత్వ కళాశాలలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఉన్నత విద్యతో అర్హత కలిగిన అధ్యాపకులు పెనుబల్లి కళాశాలలో ఉన్నారని ప్రభుత్వ కళాశాలలో చదవడం అదృష్టంగా భావించాలని అన్నారు. తల్లితండ్రుల తర్వాత గురువులే ముఖ్యమని వారిని గౌరవించిన వారు ఉన్నత స్థానాలకు ఎదుగుతారని తెలిపారు. ఎందరో మేధావులను విద్యావేత్తలను అందించిన ప్రదేశమని అన్నారు. మండలం నుండి ఒక ముఖ్యమంత్రి జలగం వెంగళరావులు మంత్రిగా పనిచేసిన జలగం ప్రసాద్ పెరుబల్లి మండలం నుండి వచ్చారని అన్నారు. పెనుబల్లి మండలానికి ఎంతో చరిత్ర ఉందని తెలియజేశారు. ఇక్కడ చదివిన విద్యార్థులు శిఖరాలకు అధిరోహించారని వారి వారసులుగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉన్నతంగా రాణించి కాలేజీకి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎంసెట్, జూని యర్ కాలేజీలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు డాక్టర్ మట్టా దయానంద్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాలతో అలరించారు. పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ అభివృద్ధి కీ సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కి కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కిసరీ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాధ్, జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరావు, మేకతోట్టి కాంతయ్య, అలుగోజు చిన్న స్వామి, అన్నపురెడ్డి శ్రీనివాస్, వంగా దామోదర్ , నవ జీవన్, గోగినేని రమేష్, మిట్టపల్లి కిరణ్, దొంతు మాధవ్, మల్లెల రాజా, భూఖ్య ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపి రమణమూర్తికి శుభాకాంక్షలు..

**–ఆర్ పి వి జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాధిక్ ఆలీ..**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తిని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ జాతీయ అధ్యక్షులు.. శనివారం ఎసిపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ ఆలీ మాట్లాడుతూ.. తమ సంస్థ ఆధ్వర్యంలో భవిష్యత్తులో నిర్వహించబోయే కార్యక్రమాలను ఏసీపీ కి వివరించారు. ప్రతి కార్యక్రమం మతసామరస్యం వెల్లివిరిసే విధంగా శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఏసీపి సూచించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీకి ఘన ఆరంభం






ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో 22వ తేదీన జరగనున్న ఫ్రెషర్స్ పార్టీకి శుభారంభం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు అద్భుతమైన స్వాగత వేదికను సిద్ధం చేసి, స్నేహపూర్వక వాతావరణంలో ఫ్రెషర్స్ పార్టీ జరపబోతున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ఫ్రెషర్స్ పార్టీకి సంబంధించిన ప్రత్యేక ఫ్లెక్సీను ఆవిష్కరించడం విశేషం.ఈ వేడుకలో కళాశాల అధిపతి మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కిరణ్ గారు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని, కళాశాల విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాలలోనూ ముందంజలో ఉండాలని సూచించారు.అలాగే ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చైతన్య గారు, విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానస, రాజ్, సోమశేఖర్ నవీన్, వెంకటరావు , శ్రావణి రేహమతి సాదిక్ పుల్లయతో పాటు ఇతర అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఫ్రెషర్స్ మరియు సీనియర్స్ కలిసి ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.

## అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు

**తహశీల్దార్ మన్నె.ఉషా శారద.**



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ ను తరలిస్తే కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని తహశీల్దార్ మన్నే ఉషా శారద తెలిపారు. ఎర్రుపాలెం తహశీల్దార్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో మామూనూరు రెవిన్యూలో సర్వే నెంబర్ 343 లో 5.30 ఎకరాలు, రాజుపాలెం రెవిన్యూలో సర్వే నెంబర్ 102 లో 9.18 ఎకరాలు, తాటిగూడెం రెవిన్యూ లో సర్వే నెంబర్ 31 లో 2.20 ఎకరాలు, పెద్దగోపవరం రెవిన్యూ లో సర్వే నెంబర్ 123 లో 9.30 ఎకరాలు, 186 లో 5.10 ఎకరాలకు అనుమతులు ఉన్నాయన్నారు. అనుమతులు ఉన్న క్వారీల నుంచే గ్రావెల్ తోలకాలు జరపాలని లేనిపక్షంలో అక్రమంగా తోలకాలు జరిపే వారిపై చట్ట ప్రకారం చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలోఆర్.ఐ లు రవికుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత, సంక్షేమమే లక్ష్యం

**-కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి**

**-మున్సిపల్ వర్కర్స్ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి**




ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

మున్సిపల్, కార్పోరేషన్లో పనిచేస్తున్న స్టాఫ్, అవుటసోర్సింగ్ వర్కర్స్ ఉద్యోగ భద్రత,సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) పనిచేస్తుందని రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి తెలిపారు. సంక్షేమం, హక్కుల కోసం సంఘటిత పోరాటాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ -మూడవ మహాసభలు శనివారం స్థానిక అంబేద్కర్ భవన్ లో జరిగాయి. అంతకు ముందు జెడ్పి సెంటర్ నుండి -అంబేద్కర్ భవన్ వరకు మున్సిపల్ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. మహాసభల ప్రారంభ సూచికంగా ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజి క్లైమెంట్ ఏఐటియుసి పతాకాన్ని ఆవిష్కరించారు. ఊడల కృష్ణ, తాటి నాగేంద్రబాబు అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన సమావేశంలో జైపాల్రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలు కార్పోరేషన్లలో శ్రమ దోపిడీ జరుగు తుందన్నారు. నగరాలు, పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దడంలో కీలక భూమిక చపోషిస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదని ఆయన తెలిపారు. ప్రతి పారిశుధ్య కార్మికునికి నెలకు రూ. 26 వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టంలో మున్సిపల్ కార్మికులను చేర్చకపోవడం శోచనీయమని 20 ఏళ్లుగా పనిచేస్తున్న వారిని సైతం



ఇంకా నైపుణ్యత లేని వారిగా గుర్తించడం ఏమిటని జైపాల్రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులకు 20 రేట్లు వేతనాలు పెరిగినా మున్సిపల్ కార్మికులకు మాత్రం అందులో 50వ వంతు



కూడా పెరగలేదని ఆయన తెలిపారు. మున్సిపల్ కార్మికుల పట్ల పాలక వర్గాలు వివక్షను ప్రదర్శిస్తున్నాయని ఆయన తెలిపారు. చాలా సందర్భాల్లో పని ఒత్తిడికి గురి చేస్తూ కొందరు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఇది సరైంది కాదన్నారు. వైరాలో స్పెషల్ డ్రైవ్ క్రింద 55 మందిని తీసుకున్నారని వారికి మున్సిపల్ చట్టాలను వర్తింపజేయాలని ఆయన కోరారు. దసరా తర్వాత మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు, కనీస వేతన అమలు తదితర సమస్యల సాధనకు పోరాట కార్యాచరణ ప్రకటించనున్నట్లు జైపాల్రెడ్డి తెలిపారు. అనేక దశాబ్దాల పాటు ఏఐటియుసి నేతృత్వంలో పోరాడి సాధించుకున్న హక్కులకు కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని ఆయన ఆరోపించారు. ఎనిమిది గంటల పని స్థానే పది గంటల పని విధానం తీసుకు రావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశ అనంతరం 43 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మహాసభల్లో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, బిజి క్లైమెంట్ తదితరులుప్రసంగించగా ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, ఏఐటియుసి నాయకులు వేమ రాంబాబు, గారపాటి అశోక్, సిహెచ్ వెంకటేశ్వరరావు, కృష్ణ, బుర్రి ఉపేందర్, నాగేంద్రబాబు, వజీరిమియా, కృష్ణమూర్తి, రాయపూడి శ్రీను, చింతల శ్రీను, రవీందర్రెడ్డి, ఏబు, దయాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు దసరా కానుకగా చీరలు సిద్ధం

**- ఒక్కో మహిళలకు చీరలు ఒకట.. రెండా..?**




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..

మహిళా గ్రూపు సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు దసరా కానుకలు సర్వం సిద్ధం చేశారు అధికారులు. దసరా కానుక గ్రూపు సంఘాల మహిళలకు 800 రూపాయలు విలువచేసే చీరలను మహిళలకు దసరా కానుకగా పంపిణీ చేస్తున్నారు. పెనుబల్లి మండలం లో మొత్తం పండు,1260 డ్వాక్రా సంఘాల గ్రూపులు ఉన్నాయి. సుమారు 12,600 మంది పైగా మహిళలు, 46 మంది గ్రామ సమైక్యలు ఉన్నారు. వీరందరికీ మంత్రి రేవంత్ రెడ్డి దసరా కానుకగా చీరలను పంపిణీ చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఇందులో ఒక్కొక్క మహిళలకు ఒక చీర నా.. రెండు చీరలు పంపిణీ చేస్తారా అన్న విషయం సోమవారం కలెక్టరేట్లో జరిగే సమావేశంలో నిర్ణయించబడుతుందని సమాచారం. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ వేడుకలకు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క మహిళకు చీరలను పంపిణీ చేశారు. నేటి రేవంత్ ప్రభుత్వంలో మహిళా సంఘాల గ్రూపులలో ఉన్న మహిళలకి నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తుండడం డ్వాక్రా సంఘాల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తద్వారా మహిళా సంఘాల కొత్త గ్రూపులు ఏర్పాటు జరుగుతుందని మహిళా అభివృద్ధికి, మహిళా స్వయం ఉపాధికి దోహదపడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఘరానా దొంగలు ముగ్గురు దొరికారు...

**.వివరాలు వెల్లడించిన రూరల్ ఏసీపీ- తిరుపతి రెడ్డి**



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:

ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సైతం వరస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను ఖమ్మం సిసిఎస్, ఖమ్మం రూరల్ రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు. శనివారం ఖమ్మం రూరల్ ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ ముష్కరాజ్, సీసీఎస్ ఎస్ఐ శ్రీనివాస్తో కలిసి ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి వివరాలు వెల్లడించారు. రఘునాథపాలెం మండలం రేగులచల్క గ్రామానికి చెందిన జంగా వెంకన్న, అదే గ్రామానికి చెందిన వెల్లబోయిన లక్ష్మణరావు, కొత్తగూడెం జిల్లా ఎదురుగడ్డ ప్రాంతానికి చెందిన పల్లపు సంపత్తులు ఓ ముఠాగా ఏర్పడి గత కొంతకాలంగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారు. సిసిఎస్ సివిల్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేసి చాకచక్యంగా వీరిని అదుపులోకి తీసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. అదుపులో తీసుకున్న దొంగలను తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రూరల్ ఎస్సై విశ్వతేజ సిబ్బంది రాజేష్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు పింఛన్లు మంజూరు చేయాలి

**- ఎంఎస్పి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ముట్టడి**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



అర్హులైన పేదలకు పింఛన్లు మంజూరు చేయాలని ఎంఎస్పి నాయకులు గళమెత్తారు. ఎంఎస్పి నాయకులు కొలికపోగు ప్రభు మాదిగ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శనివారం ఎంఎస్పి నాయకులు, కార్యకర్తలు ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. పెనుబల్లి మండలం లింగగూడెంలోని వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పెన్షన్లను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలై ఇప్పటివరకు పెన్షన్ రాని వారికి పెన్షన్లను మంజూరు చేయాలని రంగగూడెం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి వారి డిమాండ్లను వివరించారు. ఈ కార్యక్రమంలో మంచాల సత్యనారాయణ, మంచాల నాగేశ్వరరావు, వేలూరి ఆంజనేయులు, సింగిశాల సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా ఆర్జేసి ఫ్రెషర్స్ డే

-ముఖ్య అతిధి గా హాజరై న కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

స్థానిక ట్రంక్ రోడ్ ప్రాంతంలో గల ఆర్జేసి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుక విద్యార్థుల కేరింతల మధ్య స్థానిక ఎం.బి. గార్డెన్స్ లో శనివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన కోసం ప్రణాళిక ప్రకారం ముందుకు సాగితే దేనినైనా సాధించ వచ్చున్నారు. ఖమ్మం నగరం లో గత 26 సంవత్సరాల క్రితం ప్రారంభిం చిన తమ కళాశాల అనేక విజయాలు సాధించింద న్నారు.ఈ ప్రస్థానంలో బీకాం లో యూనివర్శిటీ గోల్డ్ మెడల్ సాధించిన ఘనత తమకే దక్కుతుం దన్నారు.అదేవిధంగా గత సంవత్సరం కూడా తమ కళాశాల రెండు గోల్డ్ మెడల్స్ ను సాధించినట్లు తెలిపారు.ఇది తమకు ఎంతో గర్వ కారణం అన్నారు.తమ కళాశాల ప్రారంభించిన నాటి నుండి 25వేల మంది విద్యార్థులు ఉత్తీర్ణులై య్యారని,వారంతా వివిధ రంగాలలో స్థిర పడినట్లు తెలిపారు.కళాశాలలో విద్యను అభ్యసించి సైంటిస్టులు గా, బ్యాంకర్లు గా ప్రభుత్వ ఉద్యోగులు గా, క్రీడాకారులుగా, కళాకారులుగా దేశ, విదేశాల్లో స్థిర పడిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇది తమకు గర్వకారణం అని పేర్కొన్నారు.అదేవిదంగా వరుసగా రెండు సంవత్సరాల పాటు యూనివర్శిటీ గోల్డ్ మెడల్స్ సాధించిన ఘనత



తమకే దక్కుతుందన్నారు. అంతే కాకుండా తమ కళాశాలలు సామాజిక కార్య క్రమాలలో కూడా అగ్రభాగాన ఉంటాయన్నారు. ఈ అంశాలకు అంకిత భావం, అనుభవం ఉన్న తమ అధ్యాపకులే కారణమన్నారు .విద్యార్థులు చదువును ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు అని



అన్నారు.పేదరికం, తెలివి చదువుకి అడ్డు కానే కాదు అన్నారు. నిరుపేద కుటుంబాలవారు ఎంతోమంది విద్యార్థులు ఐఏఎస్ లుగా,ఇతర ఉన్నత అధికారులు గా స్థిర పడ్డారని తెలిపారు. దీనికి పట్టుదల తో కూడిన కృషే కారణమని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం విద్యా ర్థులు కూడా ఆ ఒరవడి ని కొనసాగించి జీవితంలో స్థిర పడి తల్లిదండ్రుల కలలు నెరవేర్చే వారీగా తయారు కావాలని సూచించారు. విద్యార్థులు చదువుకునేందుకు తన సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని స్పష్టం చేశారు.చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్,గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్జేసి డిగ్రీ,జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఏ.లింగయ్య,ఎస్. లక్ష్మీపతి,డిగ్రీ ఇంచార్జీ ఆంజనేయులు లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల పెండింగ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి.....

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు

-జాతీయ రహదారుల నిర్మాణ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించిన సీఎస్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జాతీయ రహదారుల నిర్మా ణాలు అయ్యేలా పెండింగ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చే యాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి సిఎస్, జాతీయ రహదారుల నిర్మాణ పురోగతిపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు.హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ విజయవాడ ఎన్.హెచ్ 65 ఆరు లైన్ల రోడ్డు పనులు, హైదరాబాద్ నుంచి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్, హైదరాబాద్ - డిండి ఎన్ హెచ్ 765 నాలుగు లైన్ల రోడ్డు, ఎన్.హెచ్ 163 మన్నెగూడ సెక్షన్ 4 లైన్ల రోడ్డు, హైదరాబాద్ - మంచిర్యాల కారిడార్ 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడర్ పనులపై సీఎస్ సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సి.ఎస్. కే.రామకృష్ణా రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పలు జాతీయ రహదారుల నిర్మాణ పనులు భూ సేకరణ ఆలస్యం కావడం వల్ల పురోగతి ఆశించిన స్థాయిలో ఉండటం లేదని, దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నారని తెలిపారు.నాగపూర్ విజయవాడ ప్రాంతాలను కలుపుతూ వేసే ఎన్.హెచ్.163జి 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే మన రాష్ట్రంలో 278 కి.మీ. వేయాల్సి ఉంటుందని, దీనికి అవసరమైన 1382 హెక్టార్ల భూ సేకరణకు ఇప్పటి వరకు 1184 హెక్టార్ల భూ బదలాయింపు పూర్తి




చేశామని అన్నారు. కోర్టు కేసులలో సకాలంలో ప్రభుత్వం తరపున వాదనలు వినిపించి స్టే తొలగిపోయేలా చూడాలని అన్నారు. భూ సేకరణ సంబంధించి పెండింగ్ ఉన్న ఆర్బిట్రేషన్ అవార్డు కేసులు పరిశీలించి త్వరగా డిస్పోజ్ చేయాలని అన్నారు. భూ సేకరణ అంశంలో రైతులను ఒప్పించేందుకు స్థానిక మంత్రివర్యులు, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలని అన్నారు.జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేసేందుకు నిధులు అందుబాటులో ఉన్నాయని, పెండింగ్ భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి జాతీయ రహదారుల నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చూడాలని సీఎస్ ఆదేశించారు. భూసేకరణ అంశంలో ఉండే చిన్న, చిన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి పనులు త్వరగా జరిగేలా చూడాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్.హెచ్ 163జి పరిధిలో ఖమ్మం జిల్లాలో కోర్టు స్టే ముగిసినందున 12 కిలో మీటర్ల మేర రోడ్డు వేసేందుకు 42 హెక్టార్ల భూసేకరణ వేగవంతంగా పూర్తి చేసి, అక్టోబర్ చివరి నాటికి ఎన్.హెచ్.ఏ. కు భూ బదలాయింపు చేస్తామని అన్నారు. కొదుమూరులో పెండింగ్ ఉన్న 7.39 హెక్టార్ల భూ బదలాయింపు రాబోయే 10 రోజులలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో నేషనల్ హైవే పి.డి. దివ్య, ఈఈ యుగేందర్, భూగర్భ,గనుల సహాయ సంచాలకులు ఆర్.సాయినాథ్, కలెక్టరేట్ భూ సేకరణ విభాగం సెక్షన్ అధికారులు, ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనిధి కాన్సెప్ట్ పాఠశాల లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

స్థానిక శ్రీనిధి కాన్సెప్ట్ పాఠశాలలో బతుకమ్మ స ంబరాలు తెలంగాణ సం స్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ అత్యంత ఉత్సాహంగా శనివారం విద్యార్థినులతో నిర్వహించారు.ఈ బతుకమ్మ ఉత్సవాల నిర్వహణ విధానం విద్యార్థినులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా పూలను సేకరించి అలం కరించిన బతుకమ్మలను తయారు చేశారు.బతుకమ్మలకు పూజలు చేసి, టీచర్లు విద్యార్థులకు ఈ ఉత్సవం ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, ఆటపాటలు, కోలాటాలతో ఉత్సాహంగా కళ్లకు కట్టించేవిధంగా సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ పాటలు పాడడం, సమూహంగా పాల్గొనడం ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా విరిచింది.కార్యక్రమం ముగిసిన తర్వాత సమీపంలోని నీటి తొట్లలో బతుకమ్మను నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్, సెక్రటరీ ప్రిన్సిపాల్ బి. అంజన్ బాబు మాట్లాడుతూ, “ఇలాంటి పండుగలు జరుపుకోవడం వల్ల మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో భావి తరాలకు తెలియపరిచినట్టు ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చందు, ఇన్చార్జి ప్రిన్సిపల్ డి. శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మామిల్లగూడెం శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**





ఖమ్మం జిల్లా స్థానిక మామిళ్ళగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి .ఈ కార్య క్రమంలో పిల్లలంద రూ సాంప్రదాయ దు స్తులను ధరించి, చక్క గా పూల తోటి బతు కమ్మను పేర్చి అమ్మ వారికి పూజ చేసి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ కోలాటం వేస్తూ ఆన ందంతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు .తెలంగాణ పండుగైన బతుకమ్మ పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీ విద్య , ఏ.జి.ఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ , డీన్ ఉమా, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతీ ,పిపిటి కోఆర్డినేటర్ గౌతమి , ప్రైమరీ ఇన్చార్జి రేణుక ,పి పి టి ఇంచార్జి గీత మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు .

## సిపిఐ జాతీయ మహాసభలకు ఖమ్మం ప్రతినిధులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



పంజాబ్ లోని మొహలీలో జరుగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ 25వ మహా సభలకు ఖమ్మం జిల్లా ప్రతినిధి వర్గం శని వారం బయలుదేరి వెళ్లింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమం తరావు నేతృత్వంలో వీరంతా చండీఘర్ మహాసభలకు ప్రతినిధులుగా వెళ్లారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్ కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు ప్రతినిధి బృందంలో ఉన్నా రు. ఐదు రోజుల పాటు జరిగే ఈ మహాసభల్లో వీరు పాల్గొననున్నారు.

# పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్య అత్యవసరం

**-విశ్రాంత ఐఏఎస్ అధికారి ఐ. వి.సుబ్బారావు**



**బూర్గంపాడు,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రాథమిక విద్యలో పూర్వ ప్రాథమిక విద్య ప్రవేశపెట్టడం అత్యంత ఆవశ్యకమని దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ప్రణాళికలు రచిస్తున్నదని విశ్రాంత ఐఏఎస్ అధికారి ఐ వి సుబ్బారావు అన్నారు. శనివారం మండలంలోని నాగినేని ప్రోలు ప్రాథమిక పాఠశాలలో ఉన్న అంగన్వాడీ పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి పరిశీలించి అక్కడి పిల్లలతో మాట్లాడారు. అనంతరం అంగన్వాడి కార్యకలాపాల గురించి అక్కడే అంగన్వాడీ టీచర్, స్థానిక సూపర్వైజర్ తో మాట్లాడి తెలుసుకున్నారు. పిల్లలకు అందించే వివిధ రకాలైన పోషక పదార్థాలు అదేవి ధంగా తల్లులకు అందించే పోషక ఆహారం గురించి తెలుసుకున్నారు. పాఠశాల ఆకర్షణీయంగా తీర్చిదిద్దటం పట్ల అక్కడి అంగన్వాడి కేంద్ర సిబ్బందిని ప్రశంసించారు. అనంతరం అదే పాఠశాలలోని కృత్రిమ మేధ ద్వారా ఎఫ్ ఎల్ ఎన్ అభివృద్ధి కార్యక్రమాన్ని పరిశీలించి ఈ కార్యక్రమం పిల్లలు అభ్యసన మెరుగుపరచుకోవటానికి గొప్ప అవకాశం అని దీనిని సమర్థవంతంగా వినియోగించి అన్ని పాఠశాలల్లో అమలయ్యేటట్లుగా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఐఏఎస్ అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ విద్యాచందన, జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు నాగ రాజశేఖర్, సతీష్ కుమార్, సైదులు, మండల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెంలోని సింగరేణి గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ తో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా అభివృద్ధి అధికారి, సిడిపిఓలు, ఇండస్ట్రియల్ అధికారులతో, సమావేశం నిర్వహించిన ఆయన పూర్వ ప్రాథమిక విద్యను ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయటం పట్ల అందరి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అంతేగాక విద్యావ్యవస్థ పటిష్టవంతంగా నడవడానికి కావలసిన సూచనలు సలహాలను కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ నాగరాజు శేఖర్, వివిధ మండలాల మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా, సిడిపిఓలు, జిల్లా పారిశ్రామిక అభివృద్ధి అధికారి పాల్గొన్నారు.



## విద్యార్థి దశలోనే స్వచ్ఛతపై అవగాహనతో ఉండాలి- ఎంపీడీఓ రవి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** మండలంలోని పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం ఎంపీడీఓ తాళ్లూరి రవి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్-స్వచ్ఛహి సేవ అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలను మండల విద్యాధికారి జుంకీలాల్ పర్యవేక్షించారు. స్వచ్ఛ భారత్-స్వచ్ఛహీ సేవ వ్యాసరచన, క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సవంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థినీ, విద్యార్థులకు ఎంపీడీఓ బహుమతులను అందచేసారు. పాఠశాల విద్యార్థి దశలోనే స్వచ్ఛతపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, తద్వారా విద్యార్థులకు వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలుగుతుందని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల అనుభవాలే- పిల్లలకు పాఠాలు..

**-ప్రత్యేక అధికారి షేక్ బురాన్...**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).** తెలంగాణ ప్రభుత్వం గురుకులాలలో కల్పిస్తున్న సదుపాయాలు సౌకర్యాలతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, సమాజ శ్రేయస్ కొరకు విద్యార్థులు చెడు వ్యసనాల ద్రోవ పట్టకుండా తల్లిదండ్రుల అనుభవాలే విద్యార్థులకు పాఠాలుగా నేర్పించాలని గురుకుల ప్రత్యేక అధికారి షేక్ బురాన్ అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలుర డిగ్రీ, జూనియర్ గురుకులంలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్ విద్యార్థుల మీద ఆధారపడిందని, దానికి తల్లిదండ్రులు మీ బాధ్యతతో సమాజ శ్రేయస్సు కొరకు పిల్లలను పెంచాలని, పిల్లల చెడు మార్గాలకు వెళ్లకుండా విద్యార్థి దశలోనే అరికట్టేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ మెరుగుపరిచే విధంగా అధ్యాపకులు తీర్చిదిద్దాలని తల్లిదండ్రులు సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తల్లిదండ్రులతో బహుమతి ప్రధానం చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల బృందం, కళాశాల బృందం, తదితరులున్నారు.

## బ్రిలియంట్ లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు



**బూర్గంపాడు సూర్య ( మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి పలు రకాల పూలతో బతుకమ్మలను చేసి జానపద పాట లు నృత్యాలతో తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా అంగరంగ వైభవంగా బ్రిలియంట్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ని ర్వహించారు. ఈ పండుగను 9 రోజులు పాటు వివిధ రకాల పసుపు రంగు పూలతో బతుక మ్మ ను అలంకరించి ఆటపాటలతో ఆనందో త్సాహాల మధ్య మహిళలు అత్యంత వైభవం గా జరుపుకునే పండుగ.ఈ సందర్భంగా బ్రిలి యంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి. ఎన్. ఆర్.మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాం ప్రదాయాలను ప్రతిబింబించే అత్యంత పెద్ద పం డుగ బతుకమ్మ పండుగ అని ఆయన అన్నా రు.ఈ పండుగ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొం దినప్పటికీ బతుకమ్మ అంటే తెలంగాణ తెలం గాణ అంటే బతుకమ్మగా ఈ పండుగను తెలం గాణ రాష్ట్ర ప్రజలే కాక నేడు ప్రపంచవ్యాప్తంగా మహిళలు వివిధ రకాల పూలను సేకరించి బ తుకమ్మలను పేర్చి ప్రతిరోజు ఒక్కోరకమైన నై వేద్యాల్ని సమర్పిస్తూ చివరి రోజు సద్దుల బ తుకమ్మను నిమజ్జనం చేస్తారని ఆయన పేర్కొ న్నారు.బతుకమ్మ పండుగను చేయడం అంటే ప్రకృతి సౌందర్యాన్ని వనరులను కాపాడటం లో ప్రజల శాస్త్రీయ విధానం కొట్టొచ్చినట్లు కని పిస్తుందని ఆయన అన్నారు.విద్యార్థులకు చ దువుతోపాటు సంస్కృతి సంప్రదాయాలపై స మాజం పట్ల అవగాహన కల్పించాలని ఉద్దే శంతోనే ఈ వేడుకలను నిర్వహించడం జరిగిం దన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యా యులు బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు




**ఖమ్మం (సూర్య బ్యూరో):** బతుకమ్మ పండుగ పురస్కరించుకుని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు సం దడిగా సాగాయి. సాం ప్రదాయ వస్త్రాలు ధరించిన విద్యార్థినులు పూలతో బతుకమ్మ పేర్చి ఆడిపాడారు. ఆటపాటలతో పాఠశాల కోలా హలంగా మారాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, నేటి తరం యువతకు బతుకమ్మ గురించి తెలుపవలిసిన అవసరం మనందరిపైన ఉన్నదని తెలిపారు. దసరా, బతుకమ్మల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరి ంచారు. అనంతరం విద్యార్థినులు సంప్రదాయక బట్టలు ధరించి, వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరి చారు. కార్యక్రమంలోస్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌కు జరిమానా విధించిన ఎస్ ఎస్



**సూర్య ప్రతినిధి ఖమ్మం** 36వ డివిజన్‌లో వివిధ దు కాణదారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడినందుకు శాని టరీ సూపర్వైజర్ మాదాసు సాంబయ్య శని వారం వారికి రూ.10, 000/- జరి మానా విధించారు. మొత్తం 10 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీనం చేసుకోబడింది. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించేది లేదని ఈ సందర్భంగా ఎస్ఎస్ హెచ్చరించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు వినియోగదారులందరూ గుడ్డ, జూట్ సంచులు వాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు



## ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు..

**-రాష్ట్ర,జిల్లా సరిహద్దుల్లో 15 చెక్ పోస్టుల ఏర్పాటు... నిరంతర పర్యవేక్షణ,-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఆంధ్రప్రదేశ్ నుండి ఇసుక అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నిబంధనలు విరుద్ధంగా జరిగే ఇసుక రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా పోలీస్, మైనింగ్, తదితర శాఖల సమన్వయంతో నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని అధికారులకు ఆదేశించారు. చెక్ పోస్టులలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్ర నుంచి ఇసుక రవాణా చేసిన వాహనాలపై కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాపై స్థానిక పోలీసుల పెట్రోలింగ్ తో పాటు స్పెషల్ బ్రాంచ్ అధికారుల నిరంతరం నిఘాతో పూర్తిస్థాయిలో సమాచారం సేకరించాలని సూచించారు. జిల్లా, రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 15 చెక్ పోస్టులలో సిబ్బంది 3 షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పోలీస్ కమిషనర్ వివరించారు.

# ఉపాధ్యాయుల కృషికి తల్లిదండ్రుల పాత్ర కీలకంగా మారాలి

- విద్యార్థులకు చదువుతోపాటు ఁ క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యం
- పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ప్రవర్తనను గమనించాలి
- పిల్లల హెయిర్ స్టయిల్ వేషధారణ తప్పనిసరిగా మారాలి
- విద్యార్థులకు సెల్ ఫోన్లకు టీవీ లకు దూరంగా ఉంచడం వల్ల మంచి ఫలితాలు వస్తాయి
- జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం ఉప్పల్ రెడ్డి






**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)-** తమ పిల్లలకు చదువుతోపాటు క్రమశిక్షణ కూడా ముఖ్యం అని చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఎం ఉప్పల్ రెడ్డి అన్నారు. శనివారం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిటిఎం కార్యక్రమం (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వీరిని ఉద్దేశించి ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు సంవత్సరాలుగా పదో తరగతి ఫలితాల్లో మండలమే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఈ సంవత్సరం కూడా అదే పట్టుదలతో మండలమే కాకుండా జిల్లాలోనే మొదటి స్థానం వచ్చేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యా బోధనలు చేస్తున్నారన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు కంటికి రెప్పలా కాపాడుకుంటూ తమ పిల్లల భవిష్యత్తుకు పునాదిరాలు వేస్తున్నారన్నారు. దీనికి తల్లిదండ్రుల బాధ్యత కూడా ముఖ్యమన్నారు. ముఖ్యంగా తమ పిల్లలను ఉదయం ఐదు గంటలకు లేపి రెండు గంటల పాటు చదవడం రాయడం చేయించాలన్నారు. అలాగే రాత్రి 9 గంటల లోపు పిల్లలు నిద్రపోయేలా చూడాలన్నారు. అలాగే ముఖ్యంగా తమ పిల్లలకు సెల్ ఫోన్లు, ఇంట్లో ఉన్న టీవీలకు దూరంగా ఉంచాలన్నారు. అలాగే తమ పిల్లల హెయిర్ స్టయిల్, వేషధారణలో చాలా మార్పులు వస్తున్నాయని తల్లిదండ్రులు వాటిని గమనించి ఎప్పటికప్పుడు వారికి మంచి ప్రవర్తన కట్టుబొట్టు, నేర్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు చదువులతో పాటు ఇంటి పనులు, క్రీడలపై, కూడా ఆసక్తి కలిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. పిల్లలు ఉదయం రాత్రి సమయం పాలన పాటించడం ద్వారా మంచి ఆరోగ్యంతో పాటు వారు చదువుకునేందుకు ఆసక్తి కనబరుస్తారన్నారు. అలాగే పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా స్కూలుకు వచ్చేలా తల్లిదండ్రులు చూసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలు సాధించిన వారికి బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు దొరుకుతుందని తద్వారా ఇంటర్ బీటెక్ చదువుతోపాటు ఓ మంచి ఉద్యోగం కూడా సాధించే అవకాశం ఉందన్నారు. కావున తల్లిదండ్రులు తప్పనిసరిగా పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఉపాధ్యాయుల కృషికి తల్లిదండ్రుల పాత్ర కీలకమని మీ సహకారంతో తమ పిల్లల భవిష్యత్తుకి ఢోకా ఉండదన్నారు. ఇలా ఉపాధ్యాయులను తల్లిదండ్రులు అందరం కలిస్తే ఈ సంవత్సరం జిల్లాలోనే మొదటి ర్యాంకుతో పాటు 100కు 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వేసే వస్తువుల్లో పిల్లలు చెరువులు, బావులు కుంటలు వద్దకు వెళ్లకుండా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇటీవల కాలంలో ఎంతోమంది విద్యార్థులు ఈత కోసం వెళ్లి తమ ప్రాణాలు పోగొట్టుకున్నారని అలాంటి ఘటనలు మనకు జరగకుండా తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సందర్భంగా ప్రతి పేరెంట్స్ మీటింగ్ కు క్రమం తప్పకుండా వస్తున్న జాఫర్ ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించి పెన్ను ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎండి వాజీదు, రాజేశ్వరి, సత్యవాణి, మధు, వీరన్న, కైసర్, పిడి సృజన, నరేష్, రామకృష్ణ, లక్ష్మణ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలో రవీంద్ర పబ్లిక్ స్కూల్ ప్రైవేట్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలబడుతుందని, తీరొక్క పువ్వులతో బతుకమ్మ ఎంతో కన్నుల పండుగగ బతుకమ్మకు స్మరిస్తూ చిన్నారులు చేసిన పాటలు నృత్య రూపకాలు పలువురిని ఆకట్టుకున్నాయన్నారు. విద్యార్థులు విచిత్ర వేషధారణతో హాజరై బతుకమ్మ సంబరాలు విజయవంతం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పండుగ వాతావరణం పాఠశాలలో కల్పించడం బతుకమ్మ సంబరానికి వన్నెతెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబును కలిసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబును అశ్వరావు పేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ హైదరాబాదులోని మినిస్టర్ ఛాంబర్ లో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు త్వరగతిన పరిష్కరించాలని నియోజవర్గ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరినట్టు సమాచారం. స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యేకి తెలిపారు.

# ఉత్సాహంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు



చర్ల,(సూర్య (మేజర్ న్యూస్)- సెప్టెంబర్ 21వ తారీకు నుండి పాఠశాలలకు దసరా సెలవులు ఉన్న నేపథ్యంలో చర్ల మండలంలోని అన్ని పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. చిన్నారుల చిట్టి చేతులతో బతుకమ్మలను పేర్చి ఒకచోట ఉంచి వాటి చుట్టూ కోలాటం, రేల నృత్యాలు చేస్తూ ఆడి పాడారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం, గురుదేవ్ విద్యాలయంలలో బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ పేర్చడానికి ఉపయోగించే పువ్వుల గొప్పదనాన్ని ఉపయోగాన్ని పిల్లలకు వివరించిన ఉపాధ్యాయినులు వారితో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఒక్కొక్క పువ్వు వేసి ఓ చందమామ.... బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ జానపదాలు పాడారు. ముఖ్యంగా మారుమూల ఆదివాసీ గ్రామాలలోని పాఠశాలల్లో విద్యార్థుల బతుకమ్మ ఆటా పాటా చూడముచ్చట గొలిపింది తర్వాత రోజు నుండి సెలవులు కాబట్టి విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంగా ముందస్తు బతుకమ్మ ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**-పాల్గొన్న మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-మండలపరిధిలోని ఎర్రగుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు వసుంధర ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ పాటలతో ఎంతో ఉత్సాహంగా నృత్యాలు వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు పాల్గొని ముందస్తు బతకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మకు ప్రత్యేకమైన స్థానం ఉందని, మహిళలు చిన్నారులు పూలను సేకరించి బతుకమ్మను పేర్చుకొని ఎంతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకుంటారని, ప్రతి గ్రామ వీధుల్లో బతుకమ్మ సంబరాలు జరుగుతాయని, విద్యార్థి దశ నుంచి బతుకమ్మ ప్రాముఖ్యత తెలంగాణ సంస్కృతి గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత, సంధ్య, శ్రీదేవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



సూర్య
ఆదివారం 21, సెప్టెంబర్ 2025

# మైలారం పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని మైలారం జిపిఎస్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ముందస్తుగా విద్యనభ్యసిస్తున్న బాలికలు రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి నృత్యాలు చేశారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం, మన సాంప్రదాయాల సాక్ష్యం అయినబతుకమ్మ పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటాం. ఇది పూల పండగ మాత్రమే కాదు. సోదర భావం, ఐక్యత ఆడబిడ్డల ఆనందం. ప్రకృతి పట్ల కృతజ్ఞతలు తెలియజేసే సాంస్కృతిక చిహ్నం.పూలతో చేసిన బతుకమ్మలో ప్రకృతి సౌందర్యం దాగి ఉంటుంది. ఆడపిల్లలు వలయంగా చేరి పాడే బతుకమ్మ పాటల్లో తెలంగాణ మట్టిలోనే మనసు ప్రతిబింబిస్తుంది. ఈ పండుగ స్త్రీ శక్తిని, పర్యావరణ పరిరక్షణను, సంప్రదాయాల గౌరవాన్ని మనకు గుర్తు చేస్తుంది.అందరం కలిసి బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుందామని మన సంస్కృతిని కాపాడుకుందాం తెలంగాణగౌరవాన్ని, నిలబెట్టుదాం అన్నారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతోగు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ, కొమరం లాలయ్య, కృష్ణ మోహన్ బాబు, లక్ష్మీనారాయణ సాంబశివరావు, రాంబాబు , కుమార్ రాజా, రామయ్య, శ్రీను, చిన్న, రమేష్, అంగన్ వాడి టీచర్ బాయమ్మ, ఆయా జోగ సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లి స్కూల్లో పిటిఎం-బతుకమ్మ సంబురాలు.



టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)– మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ముందస్తుగా ఘనంగా నిర్వహించినట్లు శనివారము ఉపాధ్యాయులు తెలిపారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు పిటిఎం సమావేశం నిర్వహణ తో పాటు, ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ సారధ్యంలో జరిగిన, ఈ వేడుకల్లో విద్యార్థులు బతుకమ్మలను తయారు చేసుకొని, వచ్చి పాఠశాల ప్రాంగణంలో, అందరూ కలిసి బతుకమ్మ ఆట పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మల విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పాఠశాలలో చదువులతో పాటు, వివిధ అంశాలలో, ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందించారు. ఇటీవల మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం అందుకున్న వారిని బొకే లు, శాలువాలతో సత్కరించారు. రిటైర్డ్ తహసిల్దార్ నాగరాజు, ప్రమీల దంపతులు బహుమతులను స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ పొగాకు లక్ష్మి , బొమ్మనపల్లి జిల్లా పరిషత్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ మంగీలాల్, ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి జిల్లా కోఆర్డినేటర్, రిటైర్డ్ హెచ్ఎం మేకల జ్యోతి రాణి, జాయింట్ సెక్రటరీ కళ్యాణి, స్కూల్ హెచ్ ఎం ఉమా, అసిస్టెంట్ టీచర్ జరపల పద్మ, ఐఆర్పి టీచర్ నీరజా, షారోన్, సిఆర్పి అబ్బయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో వైభవంగా బతుకమ్మ సంబరాలు మొదలు..

దమ్మపేట సూర్య (మేజర్న్యూస్) – మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని లు తరగతుల వారీగా వారు చేసిన బతుకమ్మలను వేళ్ళ తాళాలు నడుమ ప్రదర్శన నిర్వహించారు.ఈ క్రమంలోనే బతుకమ్మ పాటలకు నృత్యలు చేస్తూ ఆహ్లాదకరంగా సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషారాణి, తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## డి.ఏ.వీ.పాఠశాల ఉపాధ్యాయునికి కీర్తి చక్ర జాతీయ పురస్కారం



పాల్వంచ,సూర్య(మేజర్న్యూస్)– స్థానిక డి.ఏ.వీ.పాఠశాల లో హిందీ ఉపాధ్యాయుని గా పనిచేస్తున్న ఎం.ఎస్.వీ.కృష్ణా రావుకి హైదరాబాద్ రవీంద్ర భారతి వేదికగా శ్రీగౌతమేశ్వర సాహితీ కళా సేవా సమితి.కరీంనగర్ వారు విద్యా రంగం లో చేసిన విశిష్ట కృషికి గాను కీర్తి చక్ర జాతీయ పురస్కారాన్ని శనివారం అందచేశారు.అందులో భాగంగా వారు స్వర్ణ కంకణం, బంగారు పతకం, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలయాజమాన్యం, అధ్యాపక బృందం కృష్ణారావు ని అభినందించారు.

## సీనియర్ అడ్వకేట్ గంగాధర్‌ను పరామర్శించిన కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచకు చెందిన సీనియర్ అడ్వకేట్,కాంగ్రెస్ నాయకులు అయిత గంగాధర్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స అనంతరం పాల్వంచ ఇందిరానగర్ కాలనీలోని గంగాధర్ నివాసానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావుతో పాటు కాంగ్రెస్ నాయకులు శనివారం వెళ్లి పరామర్శించారు. ఆయన అనారోగ్య విషయాన్ని చికిత్స అనంతరం ఆరోగ్యం కుదుటపడిన విషయాలను తెలుసుకున్నారు. గంగాధర్ సంపూర్ణ ఆరోగ్యవంతుడు కావాలని కొత్వాల ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,వై వెంకటేశ్వర్లు సందు ప్రభాకర్,ఎస్కే చాంద్ పాషా, భూక్య గిరిప్రసాద్,ధర్మసోత్ ఉపేందర్ నాయక్,డిష్ నాగేశ్వరరావు,ఎస్ కే భాష జగన్నాథం అజిత్,చింతలచెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు





ఆళ్లపల్లి, సూర్య(మేజర్న్యూస్)– మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మసంబరాలతో పాటు మండల పరిధిలోని మర్కోడు జడ్.పి.హెచ్.ఎస్, ఎంపీపీఎస్, ఆళ్లపల్లి శాంతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తీరక్క పూలతో బతుకమ్మను పేర్చి నృత్యాలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబులాల్, అగ్గి రామకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – జడ్పీహెచ్ఎస్ బేతంపూడి, ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాలతో పాటు ప్రైవేట్ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ బతుకమ్మ సంబురాల్లో పాఠశాల అధ్యాపక బృందంతో పాటు విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని ఆట పాటలతో అలరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన యొక్క సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకోవడం చాలా ఆనందాన్నిచ్చిందని, బతుకమ్మ ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేస్తూ మీరు కూడా ముందు ముందు మన సంస్కృతి సాంప్రదాయాలను విడనాడకుండా ఇటువంటి కార్యక్రమాలను, సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించాలన్నారు. అనంతరం ఉత్తమ బతుకమ్మలు తెచ్చిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ బేతంపూడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తారా సింగ్, ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దరావత్ జైల్ సింగ్, ఉపాధ్యాయులు గోపాలకృష్ణ, వ్యాగొడుతండ ఎంపీపి ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు బానోత్ లక్ష్మణ్, భుక్య రమేష్ బాబు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ పై విద్యార్థులు ర్యాలీ



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మర్కోడు జడ్.పి.హెచ్.ఎస్, ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు శనివారం స్వచ్ఛత హౌ సేవ కార్యక్రమంపై చేతిలో చీపురుపట్టు చెత్తను తరిమికొట్టు, పర్యావరణ లోపం మానవులకు శాపం అంటూ నినాదాలు చేస్తూ మర్కోడు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. తదనంతరం ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాబులాల్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అగ్గి రామకృష్ణ, ఉపాధ్యాయులు చిన్నేశ్వరావు, చందరావు,సురేష్, వేణుగోపాల్, బన్సీలాల్, ప్రేమ్ కుమార్, హరినాథ్,రమేష్, శారదామని తదితరులు పాల్గొన్నారు.

# 9వరోజు కొనసాగినడైలీ వేజెస్ వర్కర్లసమ్మె



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కార్మికులు, అవుట్ సోర్స్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మె శనివారము తొమ్మిదో రోజు యధావిధిగా కొనసాగింది. రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని అన్ని ఆశ్రమ పాఠశాలల్లో, గత 30 సంవత్సరాలుగా చాలీ,చాలని ,వేతనాలతో పనిచేస్తూ, గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు సేవలు అందిస్తున్న ,డైలీ వేజెస్ వర్కర్ల యొక్క న్యాయమైన డిమాండ్లను ,వెంటనే పరిష్కరించి, గత 9రోజులుగా చేస్తున్న సమ్మెను విరమింప చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్)జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలోని సమ్మె శిబిరాన్ని, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సందర్శించి సంఘీభావాన్ని, మద్దతును తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎ.కిషన్, కె.ఎర్రయ్య, డి.వీరన్న, ఎం.శ్రీనివాసరావు, బి.వీరన్న, బి.కస్నా నాయక్, టి.రామారావు, ఎం.రాంబాబు, కె.బిక్షమయ్య, బి.శ్రీవాణి, జి.బిచ్చ, డి.స్వామి, జానయ్య పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఆర్ అండ్ బి ఎస్ సి భీముడు సతీమణి దశదినకర్మలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి పైడి



దమ్మపేట,సూర్య(మేజర్‌న్యూస్)– ఇటీవల అనారోగ్య కారణంగా మరణించిన రిటైర్డ్ ఆర్ అండ్ బిఎస్‌సి భూక్య బీముడు సతీమణి సుధారాణి దశదిన కర్మ కార్యక్రమం జిల్లా లోని చుంచుపల్లి గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ జెడ్పిటిసి, ఖమ్మం ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు పాల్గొని మృతురాలి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడితోపాటు డి ఈ పరుచూరి కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో దసరా ఉత్సవాలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పట్టణంలోని ఒడ్డుగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో దసరా ఉత్సవాలు అంబరాంటాయి. ఈ సందర్భంగా విద్యార్థులు రకరకాల పువ్వులతో అలంకరించిన బతుకమ్మలను తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మిర్యాల రాణి మాట్లాడుతూ దసరా అనేది చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచించే ఒక ముఖ్యమైన పండుగ, దసరా అంటే సంస్కృతంలో "దశ " అంటే "పది" అని "రా" అంటే "రోజు" అని అర్థం.నవరాత్రులు ముగిసిన పదవరోజున దీన్ని జరుపుకుంటారు. అని వివరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జోన్ జయ ప్రకాష్ (ఎ.జి.యమ్) మాట్లాడుతూ బతుకమ్మ అనేది తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఒక సాంప్రదాయ పూల పండుగ ఈ పండుగ మహలయ అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుగుతాయి.ఈ 9 రోజుల ఉత్సవాలు దుర్గాష్టమితో ముగిసి దసరా పండుగకు రెండు రోజుల ముందు వస్తాయి. బతుకమ్మ గౌరీ దేవికి అంకితం చేయబడింది మరియు తెలంగాణా సంస్కృతికి ప్రతిక అని తెలియ చేసారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జోనల్ ఇన్చార్జ్ మాధవి మాట్లాడుతూ బతుకమ్మ అనేది తెలంగాణా రాష్ట్రానికి చెందిన ఒక సాంప్రదాయ పూల పండుగ. ఈ పండుగ మహలయ అమావాస్య నుండి 9 రోజుల పాటు ఆటపాటలతో సాగుతుంది. తెలంగాణా సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిక ఈ బతుకమ్మ పండుగ అని తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రైమరీ ఇన్ చార్జ్ షమ్స్ ఇరామ్, పి.పి.టి ఇన్చార్జ్ బందారు శిరిష, అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళలు రక్తహీనతరాకుండా పోషకాహారాన్ని తీసుకోవాలి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని మహిళలు రక్తహీనతకు గురికాకుండా విలువలతో కూడిన పోషకాహారాన్ని తీసుకోవాలని టేకులపల్లి ఐసిడిఎస్ సూపర్ వైజర్ మహిళలకు తెలిపారు. శనివారం మండలంలోని గంగారం సెక్టార్ పరిధిలో గల కిష్టారం గ్రామపంచాయతీ లెవెల్ ప్రోగ్రాంను,అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్, వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి, జీరో నుండి ఐదు సంవత్సరాల వయస్సు గల, ప్రతి పిల్లవాని అంగన్ వాడీ సెంటర్ కి పంపించాలని, ప్రీస్కూల్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జి. లక్ష్మి, ఏఎన్ఎం మానస, ఆశాలు, అంగన్ వాడీ టీచర్స్, తల్లులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జనన ధ్రువీకరణ పత్రాలు

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని మద్రాస్ తండా ఎంపీ యుపిఎస్ పాఠశాలలో పేద విద్యార్థులకు తాసిల్దార్ కార్యాలయం నుండి ధ్రువీకరించిన జనన ధ్రువీకరణ పత్రాలు శనివారం విద్యార్థులకు అందజేసారు. అనంతరం పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించి, ముందస్తుగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, మండల తహసీల్దార్, ఎంపీ డి ఓ, కొత్తగూడెం ఆర్ డి ఓ కార్యాలయము, మీ సేవా లకు తిరిగి, జనన ధ్రువీకరణ పత్రాలు తీసుకోని విద్యార్థులకు అందజేయడం పట్ల, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు జి. మంగ ,బి. రాధా , రాందాస్ ,టి. బాలాజీ, బి . సకురాం, బి . మంగీలాల్, గ్రామస్తులు. రాందాస్, భీముడు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయాలి



**–ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తమ ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేసారు.శనివారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఎమ్మెస్ ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా ఇన్చార్జి దాసరి సారథి మాదిగ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘం దాస సారధి మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, గీత కార్మికులకి రూ 4వేలు, వికలాంగులకు రూ 6వేలు, కండరాలహీనతతో మంచానికే పరిమితమైన ఉన్నవారికి రూ 15 వేలు పెన్షన్ ఇస్తామని హామీచ్చారన్నారు. మందకృష్ణ మాదిగ అడుగుతున్న డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సత్యాల రెడ్డి, విజయ్, భాస్కర్, తొత్తర ము డి నాగలక్ష్మి, పుట్టి కస్తూరి, సరదా లక్ష్మి, వెంపటి సత్యవతి, అలగుండ్ల కనకలక్ష్మి, దాసరి సుగుణ, ఉపాధి కళావతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను సాధించడానికి బ్యాంకర్లు సహకరించాలి

**– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్న్యూస్)– ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా సంబంధిత వర్గాలకు సకాలంలో రుణాలు అందజేసి బ్యాంకర్ లు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు.శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రీణాల్ శ్రేష్టతో కలిసి జిల్లాలోని బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వశక్తి సంఘాల రుణాలు రికవరీ, పీఎం స్వానిధి రుణాలు,ఎఫ్.పి.ఒల ఏర్పాటు , ఇతర అంశాల పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం రూ 2291 కోట్ల పంట రుణ లక్ష్యానికి సెప్టెంబర్ చివరి వరకు రూ.409.55 కోట్లు, రూ 1416.09 కోట్ల వ్యవసాయ టర్మ్ రుణాలకు గాను 342.31 ఓట్ల రుణాలు అందించామని అధికారులు తెలిపారు.రైతు రుణాల పంపిణీ అంశంపై బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ , స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తక్కువ పంట రుణాల పంపిణీ గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు.స్వయం శక్తి సంఘాలకు చేపల పెంపకం యూనిట్లు, కౌజు పిట్టల పెంపకం తదితర యూనిట్ల స్థాపనకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని, నిర్దేశించిన లక్ష్యాలకు తక్కువగా రుణాలు అందించిన అన్ని బ్యాంకులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న 3 నెలల కాలంలో 500 యూనిట్ల స్థాపనకు బ్యాంకర్లు సహకరించాలని ఆ దిశగా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లక్ష్యసాధనకు బ్యాంకర్లు సహకరించకపోతే ఉపేక్షించేది లేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లకు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామీణ ప్రాంతంలో బ్యాంకర్లకు అందాల్సిన గ్రూపు వివరాలు వెంటనే అందజేసేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పట్టణాలలో సైతం మెప్మా బృందాల వివరాలు బ్యాంకులకు అందించి రుణాలు మంజూరి జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.జిల్లా ప్రజలు అభివృద్ధి కోసం చేపట్టే యూనిట్ల స్థాపనకు అన్ని బ్యాంకులు సహకరించాలని యూనిట్లు స్థాపించడానికి ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని దానికి అనుగుణంగా రుణ సదుపాయం కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు. చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం యూనిట్లని బ్యాంకర్లందరూ సందర్శించే విధంగా ఒకరోజు ప్రణాళిక ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యాచందన, ఎల్‌డి ఎం రామ్ రెడ్డి, మెప్మా పీడీ రాజేష్, వివిధ బ్యాంకు మేనేజర్లు , సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి వాస్తవ లాభాలు ప్రకటించి 35% వాటా పంపిణీ చేయాలి

**–రాష్ట్ర ప్రభుత్వ జోక్యంతో లాభాల వాటా తగ్గిస్తే తీవ్రమైన పోరాటం తప్పదు**

**–సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–సింగరేణి కార్మికులు చెమటోడ్చి సంపాదించిన లాభాలను రాష్ట్ర ప్రభుత్వ జోక్యంతో ఉద్దేశపూర్వకంగా తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానం కార్మిక వర్గాలలో తీవ్ర ఆవేదన కలిగిస్తోందని కోల్ మైన్స్ కార్మిక సంఘం(బిఎంఎస్) పేర్కొంది. లాభాల ప్రకటనలో అనవసర ఆలస్యం చేయడం కూడా ఈ కుట్రలకే సంకేతమని కార్మికులు అభిప్రాయపడుతున్నారు.గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టియూసి చేతగానితనం వల్లనే కార్మికులు ఈ అన్యాయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి రూ.4,701 కోట్ల లాభం సాధించినప్పటికీ, యాజమాన్యం కేవలం రూ.2,412 కోట్లను మాత్రమే చూపి, కార్మికులకు 33% లాభాల వాటాలో తీవ్రమైన అన్యాయం చేసింది. అంతేకాకుండా, సింగరేణి ఆడిట్ షీట్ విడుదల కావడంలో జరుగుతున్న ఆలస్యం అనేక అనుమానాలకు తావిస్తోంది.సింగరేణి వాస్తవ లాభాలను తక్షణమే ప్రకటించి, కార్మికులకు 35% లాభాల వాటాను న్యాయంగా కేటాయించాలని కోల్ మైన్స్ కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నది.బతుకమ్మ పండుగ ప్రారంభానికి ముందుగానే లాభాల ప్రకటన చేసి, దసరా పండుగ సందర్భంగా కార్మికులు తమ కుటుంబాలతో ఆనందంగా జరుపుకునేలా ప్రభుత్వం మరియు యాజమాన్యం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.కార్మికుల లాభాల్లో ఎటువంటి అవకతవకలు జరిగినా, సింగరేణి మొత్తాన్ని స్థంభింపజేసి తీవ్ర పోరాటం ప్రారంభించక తప్పదని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఘాటుగా హెచ్చరిస్తోంది.

## జూలూరుపాడు జడ్పీహెచ్ పాఠశాలలో దసరా బతుకమ్మ సంబరాలు

**–పాఠశాలకు మైక్ సెట్ ను వితరణ చేసిన ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు**

**–రామిశెట్టి శ్రీనివాస రావు ను సన్మానించిన ఉపాధ్యాయులు**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం దసరా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు.ఆదివారం నుంచి దసరా సెలవులు ఉండడంతో మహిళా ఉపాధ్యాయులు,బాలికలు పాఠశాల ఆవరణంలో బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు.అనంతరం పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు పాఠశాకు బ్లూటూత్ మైక్ సెట్ ను వితరణ చేసారు.తను విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థిగా మైక్ సెట్ ను అందించినట్లు శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఆయనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బాలబాలికలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మూగజీవాలను పాల్వంచ గోసాలకు తరలింపు



చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలో శనివారం చంద్రుగొండ ఎస్ఐ ఆధ్వర్యంలో తెల్లవారుజామున పెట్రోలింగ్ నిర్వహించారు.ఈ క్రమంలో మూడు అనుమానాస్పదంగా ఉన్న మూడు అశోక్ లైలాండ్ వాహనాలను ఆపి తనిఖీ చేసారు. ఎటువంటి అనుమతి పత్రములు లేకుండా మొదటి వాహనంలో ఒక ఆవు, రెండు కోడెదూడలు, రెండు ఆవు దూడలు, ఇద్దరు మనుషులు వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు, రెండో వాహనం వద్ద నుండి ఒక ఆవు నాలుగు ఆవు దూడలు, అందులో ఉన్న ముగ్గురు వ్యక్తుల నుండి ఒక మొబైల్ ఫోన్ ని, అదేవిధంగా మూడో వాహనంలో ఉన్న మూడు ఆవులు, ఒక ఒక కోడే దూడ అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులు నుండి రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వారిపై ఎఫ్ ఐఆర్ చేయడం జరిగింది. మొత్తం ఏడుగురు వద్ద నుండి ఐదు సెల్ ఫోన్లు, ఐదు ఆవులు, మూడు కోడెదూడలు, ఆరు ఆవు దూడలు స్వాధీన పరుచుకుని గోవుల రక్షణ నిమిత్తం వాటిని పాల్వంచ గోసాలకు పంపించారు.

## భారీ వర్షంతో అంతర్గత రహదారులు బురదమయం



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా శనివారం సాయంకాల సమయంలో రెండు గంటల పాటు కురిసిన భారీ వర్షానికి జల్లేరు, కిన్నెరసాని వాగులు ఉప్పొంగి ప్రవహించాయి. దాంతో రాయిగూడెం, చంద్రాపురం,కర్నెగూడెం పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకపోయాయి. దాంతో అంతర్గత రహదారులు బురద మయంగా మారాయి. మర్కోడు గ్రామపంచాయతీలో పలు కాలనీలో సైడ్ డ్రైనేజీ లేకపోవడంతో పలు కుటుంబాలు నీట మునిగాయి.

## ఆర్ఎంపీ క్లినిక్ లను తనిఖీ చేసిన అడిషనల్ డిఎంహెచ్ఓ సైదులు

**–పరిమితికి మించి వైద్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని పలు ఆర్ఎంపీ,ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను వైద్య ఆరోగ్య శాఖ భద్రాచలం అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సైదులు ఆకస్మిక తనిఖీ చేసారు. గ్రామీణ వైద్యులు నిర్వహిస్తున్న క్లినిక్ లలో పరిమితికి మించి వైద్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, సిహెచ్ఓ రామకృష్ణ, పాల్గొన్నారు.



# మాసశివరాత్రి సందర్భంగా పెద్దమ్మగుడిలో "రుద్రహెూమం"





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- మాస శివరాత్రిని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం-జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో "రుద్రహెూమం" శనివారం ఉదయం ఆలయ ఆవరణలోని యాగశాలలో నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి, స్వామివారి ఉత్సవమూర్తులను దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి మండపారాధన, గణపతి పూజలు తదితర పూజలు జరిపి అనంతరం రుద్రహెూమం నిర్వహించి చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించబడినది. రుద్రహెూమంలో ముగ్గురు దంపతులు పాల్గొన్నారు. అనంతరం రుద్రహెూమంలో పాల్గొన్న దంపతులకు అర్చకులు ఆశీర్వచనంతో పాటు శేషవస్త్రప్రసాదము అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్ చెవుగాని పాపారావు, పెండ్లి రామిరెడ్డి, భూక్యా గిరిప్రసాద్, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

**-ఈ నెల 22 నుండి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవములు**

శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) లో శ్రీ దేవి శరన్నవరాత్రమహెూత్సవములు ఈనెల 22 నుండి అక్టోబర్ 2 వరకు వైభవంగా నిర్వహించబడును. ఇందులో భాగంగా దేవాలయం, గోపురంకు, వసతి గదులకు రంగులు, సున్నాలు వేయించడం, లైటింగ్, సౌండ్స్, త్రాగునీరు, వాడు నీరు, పారిశుద్యం, కరెంటు సప్లై, సాంస్కృతిక కార్యక్రమములు, విఐపిలకు ఇన్విటేషన్స్, అన్ని శాఖలకు సమాచారం, సెక్యూరిటీ ఏర్పాటు, రోడ్డు విస్తరణ, వెహికిల్ పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేయటకు చర్యలు గైకొనబడినవి



# త్రివేణి ప్రాంగణములో బతుకమ్మ సంబురాలు





లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో ముందస్తు గా బతుకమ్మ సంబురాలకు నాంది పలికాయి. విద్యార్థిని విద్యార్థులు పలు రకాల పూలతో బతుకమ్మను అలంకరించి సంప్రదాయ దుస్తులతోపాటు తొమ్మిది అమ్మవారి అవతారాలు ప్రతిభింబించేలా వేషాధారణలతో పిల్లలు ఆకట్టుకున్నారు. భక్తి ప్రవక్తులతో పాటు బతుకమ్మ విశిష్టతను ఇనుమడింపజేసేలా ఆనందోత్సాహాలు వెల్లువిరిసాయి. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రకృతిలో మమైకమై మానవ జీవన సౌఫల్యానికి దిక్సూచిలని, ఆనందత్సోహాలతో ఉత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ ఎం. తిరుమల రావు

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియాలోని కొత్తగూడెం జిఎం కార్యాలయం లో డైరెక్టర్ (ఈ,ఎం) ఎం. తిరుమల రావు సమీక్ష నిర్వహించారు. సింగరేణిలో డైరెక్టర్ (ఈ, ఎం) బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా కొత్తగూడెం ఏరియాను సందర్శించడం జరిగింది. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కొత్తగూడెం ఏరియా తరపున పూల మొక్క, శాలువాతో ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల శాఖాధిపతులు, అధికారులు వారిని పరిచయం చేసుకున్నారు. అనంతరం కొత్తగూడెం ఏరియా లోని (ఈ, ఎం) విభాగంలోని అధికారులు, సూపర్వైజర్లు ఎంతమంది పనిచేస్తున్నారు, ఇంకా ఎంతమంది వేకెన్సీ ఉంది అని సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో ప్రతి ఒక్కరూ అంకితభావం పనిచేసి, సంస్థ పురోభివృద్ధిలో భాగస్తులు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డీజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం (ఐఈడి) ఎన్. యోహాన్, డిజిఎం(ఈ,ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టోఫర్, కొత్తగూడెం ఏరియా ఇతర విభాగాల అధిపతులు, (ఈ,ఎం) అధికారులు పాల్గొన్నారు.



# మూడు నెలలు గడుస్తున్నా ఉపాధి కూలీలకు అందని వేతనాలు

**-అధికారులు,సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కూలీలు**




జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) - మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన ఉపాధి కూలీలకు మూడు నెలలు గడుస్తున్నా వేతనాలు అందక పోవడంతో అధికారులు,ఫీల్డ్ అసిస్టెంట్ లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తమతో పనులు చేయించుకున్న అధికారులు వేతనాలు తమ ఖాతాల్లో జమ చేయడంలో అలసత్వం వహిస్తున్నారని కూలీలు పేర్కొన్నారు.గ్రామాలలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ లతొ కూలీలు వాగ్వాదానికి దిగుతున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ లు తెలుపుతున్నారు.మూడు నెలలుగా తమకూ...వేతనాలు రావడం లేదని పలు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు వాపోతున్నారు.తమ కుటుంబ పోషణ దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జోనల్ క్రీడా పోటీల్లో సత్తాచాటిన శ్రీ రామచంద్ర పాఠశాల విద్యార్థినిలు

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జోనల్ క్రీడా పోటీల్లో శ్రీ రామచంద్ర పాఠశాల విద్యార్థినిలు ప్రతిభచాటారు. అండర్-14 విభాగం కబడ్డీలో మెహేక్ అనే విద్యార్థి జిల్లా స్థాయికి ఎంపిక అవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు కిరణ్ తెలిపారు. జిల్లా స్థాయికి తమ పాఠశాల నుండి ఎంపిక అవడం తమ పాఠశాలకు ఎంతో గర్వకారణం అని ఈ సందర్భంగా ప్రత్యేకంగా పిఈటి షరీఫ్ ని అభినందించరు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలకు వేణు, షార్ఫుద్దీన్ వారికి మొమంటోస్ బహుకరించడం జరిగింది.



# పూల జాతరకు వేళాయే

**-నేటి నుండే బతుకమ్మ సంబరాలు**
**-ఎంగిలిపువ్వు బతుకమ్మతో మొదలు**
**-పుడమి మురిసే పూల జాతర బతుకమ్మ పండగ**

**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:-**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులంతా సంబరంగా జరుపుకునే వేడుక బంధాలను అనుబంధాలను గుర్తు చేస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సంస్కృతి వారసత్వాన్ని ప్రపంచాన్ని చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ ఇదో పూల పండుగ ప్రకృతిని పూజించే పండుగ తొమ్మిది రోజులు పాటు ఆడి పాడి గౌరీదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ .తొమ్మిది రోజులు పాటు సాగే పూల ఉత్సవం బతుకమ్మ భాద్రపద అమావాస్యనాడు ఎంగిలి పువ్వు బతుకమ్మగా ప్రారంభమయ్యే సంబరాలు తొమ్మిది రోజులు సాగి సద్దుల బతుకమ్మ రోజు గౌరమ్మను సాగనంపడంతో ముగుస్తాయి.ఈ తొమ్మిది రోజులు పాటు మహిళలు చేసే హడావుడి అంతా ఇంతా కాదు ప్రకృతి లభించే ప్రతి పువ్వు ఏదీ కోరి తెచ్చి రంగురంగులతో పూల బతుకమ్మలను పేర్చి నిత్యం గౌరీదేవిని తమ ఆటపాటలతో పూజిస్తారు. అందరూ కలిసి సంతోషంగా పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలాడుతారు ఒకరు పాడుతుంటే మిగతా వారంతా వంత పాడుతారు. ఎంగిలిపువ్వు బతుకమ్మతో ముగుస్తాయి పితృ అమావాస్య రోజు పెద్దలను పూజించుకుంటూ అదే సమయంలో బతుకమ్మలను పేర్చి మహిళలు సంబరాలు జరుపుకుంటారు.

**బతుకమ్మ పూలకు ప్రత్యేకత లెన్నో**

బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి ఉపయోగించే పూలకు కూడా ఒక విశేషం ఉంది ఔషధ గుణాలు ఉన్న పువ్వులను బతుకమ్మలుగా పేర్చడం కోసం ఉపయోగిస్తారు. తంగేడు గునుగ బంతి చామంతి కట్ల సంపెంగ రుద్రాక్ష పోక బంతి మల్లె మందారం మరువం పారిజాతం కమలం తామర గన్నేరు గుమ్మడి గులాబీ పట్టుకుచ్చుల పూలతో చక్కగా బతుకమ్మలను పేర్చి సంబరాలు జరుపుకుంటారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలు చక్కగా ముస్తాబై అత్యంత భక్తిశ్రద్ధలతో తయారుచేసిన బతుకమ్మలను తీసుకొని ఆలయాల్లో వీధుల్లో అందరూ గుంపుగా కూడి సంబరాలు జరుపుకుంటారు. చిన్న పెద్ద ముసలాముతక తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ సంబరాల్లో పాలుపంచుకుంటారు తెలంగాణ సంస్కృతిని తెలంగాణ గ్రామీణ జీవనాన్ని ప్రతిబింబించేలా జానపదాలను పాడుతూ ఈ పండుగ జరుపుకుంటారు.

**తొమ్మిది రోజులు బతుకమ్మ వేడుకలకు నైవేద్యాలు**

ఎంగిలి పువ్వు బతుకమ్మ గా మొదటి రోజు ఉదయం అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి పూజిస్తారు అమ్మవారికి నైవేద్యంగా నువ్వులు బియ్యం పిండి నూకలు కలిపి ప్రసాదం తయారు చేస్తారు. రెండవ రోజు ఆశ్వీజ శుద్ధ పాడ్యమినాడు అటుకులు పప్పు బెల్లంతో నైవేద్యం తయారుచేసి గౌరీదేవికి సమర్పిస్తారు అమ్మవారికి నివేదిస్తారు మూడవరోజు ముద్దపప్పు బతకముతో మహిళలు సంబరాలు చేసుకుంటారు ముద్దపప్పు పాలు బెల్లంతో నైవేద్యం తయారు చేసి గౌరీదేవి కి సమర్పిస్తారు. నాలుగో రోజు నాన బియ్యంతో బతుకమ్మను జరుపుకుంటారు నానబెట్టిన బియ్యం పాలు కలిపి నైవేద్యం తయారుచేసి అమ్మవారికి నివేదించి వేడుక చేసుకుంటారు. ఐదో రోజు అట్ల బతుకమ్మ జరుపుకుంటారు ఈరోజు అమ్మవారికి అట్లను దోశలను పెట్టి పూజిస్తారు ఆరో రోజు బతుకమ్మను జరుపుకుంటారు ఆరోజు అలిగిన బతుకమ్మ తీరుతూ సంబరాలకు దూరంగా ఉంటారు. మళ్లీ ఏడవ రోజు వేపకాయల బతుకమ్మతో వేడుక చేసుకుంటారు వేప పండ్ల బియ్యపు పిండిని చుట్టి వాటిని బాగా వేయించి వాటిని నైవేద్యంగా సమర్పిస్తారు ఎనిమిదో రోజు వెన్న ముద్దల బతుకమ్మతో సంబరాలు జరుపుకుంటారు వెన్న నువ్వులు బెల్లం కలిపి నైవేద్యంగా తయారుచేసి అమ్మవారికి నివేదిస్తారు. తొమ్మిదో రోజు చివరగా అత్యంత ముఖ్యమైన సద్దుల బతుకమ్మతో జరుపుకుంటారు ఆశ్వీజ శుద్ధ దశమి అంటే దుర్గాష్టమి నాడు ఐదు రకాల నైవిద్యాలతో సద్దుల బతుకమ్మను గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంటారు. సద్దుల బతుకమ్మ రోజు అమ్మవారికి నైవేద్యంగా పెరుగన్నం చింతపండు పులిహోరా నిమ్మకాయ అన్నం కొబ్బరి అన్నం నువ్వుల అన్నం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు.ఈ తొమ్మిది రోజుల అమ్మవారికి నైవేద్యం పెట్టి వాటిలో రకరకాల తృణధాన్యాలు ఉపయోగిస్తారు.

**బతుకమ్మను పేర్చే విధానం మహిళల ఆట నిమజ్జనం**

రాగు పళ్లెంలో తంగిడాకు లు అమర్చి వాటిపై తంగేడు పూల కట్టలు పేర్చి మధ్య మధ్యలో ఇతర పూలను వినియోగిస్తూ అందంగా బతుకమ్మను పేరుస్తారుముఖ్యంగా బతుకమ్మను పే ర్చడానికి తంగేడు గునుగు కలువపూలను ఎక్కువగా ఉపయోగిస్తారు. పువ్వులతో చక్కగా





బతుకమ్మను త్రికోణ ఆకారంలో పేర్చి దానిపై పసుపు తో గౌరమ్మను తయారు చేసి పెడతారు. ఇలా తయారుచేసిన బతుకమ్మను వైభవంగా పూజిస్తారు సాయంత్రం సమయంలో అందరూ బతుకమ్మలను తీసుకొని ఒకచోట ఆడి పాడి ఆపై బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేస్తారు అమ్మవారికి నైవేద్యంగా పెట్టిన ప్రసాదాలను మహిళలు ఒకరికొకరు పంచుకుంటారు. ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటినమ్మ వాయనం అంటూ పళ్లెంలో తెచ్చిన నీళ్లతో వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటారు ఈ ఊరు ఆ ఊరు అనే తేడా లేకుండా రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు అంబురాన్ని తాకుతాయి.మహిళలు పట్టు చీరలు కట్టుకొని పుత్తడి బొమ్మ లా ముస్తాబయి సద్దుల బతుకమ్మ జరుపుకుంటారు.

**ఆచారాలు సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ పాట**

ఆచారాలు సాంప్రదాయాలు పద్ధతులు తెలిపేలా బతుకమ్మ పాటలు పాడుతారు బతుకమ్మ పాటల్లో పురాణ ఇతిహాస కథలు మొదలుకొని తెలంగాణ వీరు ల కథలు జానపద ఇతివృత్తాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా బతుకమ్మ పాటలు తెలంగాణ సంస్కృతి ప్రతిబింబిస్తుంది బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాడే పాటలు మొదలుకొని ఒక్కేసి పోవేసి చందమామ ఒక్క జాములాయే చందమామ అంటూ ఆటపాటలతో మహిళలు నోటి నుండి జాలువారతాయి ఇంత చక్కని అందరూ సమిష్టిగా జరుపుకుని అందమైన అద్భుతమైన పండుగ ఒకటే అని చెప్పటం తెలంగాణకే గర్వ కారణం

# అపార్థాలే... నాపై బదిలీ వేటు...

**-తన బదిలీపై తహసీల్దార్ నారాయణ మూర్తి ఆవేదన**
**-100 రోజుల్లో పెనుబల్లి నెం 1 స్థానంలో**
**-సామాన్య ప్రజల వద్దకు వెళ్లి సేవలు అందించాం**
**-అర్హత కలిగిన ఏ ఒక్కరిని ఇబ్బంది పెట్టలేదు.**
**-అపార్థలతో నాపై తప్పుడు పిర్యాదులు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సాంకేతిక లోపాలతో కొన్ని సమయాల్లో సేవలకు అంతారాయం కలగటం వాస్తవమేనని దానికి కారణంగా నన్నుగా భావించి అపార్థంతో పిర్యాదులు చేసుంటారని భవిస్తున్నానని బదిలీ వేటుపై తహసీల్దార్ నారాయణ మూర్తి విచారం వ్యక్తం చేశారు. పెనుబల్లి తహసిల్దార్ నారాయణ మూర్తిపై బదిలీ వేటు పడింది. గత తహసిల్దార్ రమేష్ స్థానంలో గత జూన్ నెలలో బాధ్యతలు చేపట్టిన నారాయణమూర్తిని బదిలీ చేస్తున్నట్లు గురువారం రాత్రి కలెక్టరేట్ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయనపై పలు రకాల ఫిర్యాదులు రావడంతో బదిలీ వేటు పడినట్లు సమాచారం. తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన నారాయణమూర్తి తనదైన ప్రత్యేక మార్కుతో సేవలను ప్రారంభించారు. తన తీరుతో మొదట్లో ప్రజల్లో విమర్శలు



ఎదుర్కొంటూనే సేవలను అందించి తనదైన శైలి లో ప్రత్యేకతను చాటారు. తనను కలిసేందుకు ఇబ్బంది పడుతున్న వారి వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి పనులు అక్కడే పూర్తి చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నారాయణమూర్తి శనివారం విలేకరులతో మాట్లాడుతూ... పెనుబల్లి మండలం తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టి 113 రోజులు పూర్తి అవుతుందని తెలిపారు. ఈ కాలంలో సెలవు దినాల్లో కూడా పని చేసానని కేవలం ఒక్కరోజు మాత్రమే సెలవు తీసుకున్నానని అన్నారు. బాధ్యతలు చేపట్టిన రోజు నుండే తాసిల్దార్ కార్యాలయ ప్రక్షాళన ప్రారంభించానని అన్నారు. ఆలయంతో సమానంగా కార్యాలయాన్ని భావించి కార్యాలయాన్ని శుభ్రం పరచి క్రమబద్ధీకరించానని తెలిపారు. మండల ప్రజలకు నిజాయితీతో కూడిన సేవలను అందించాలని అర్హత కలిగిన ఏ ఒక్కరిని ఇబ్బంది పెట్టలేదని అన్నారు. ఈ 3 నెలల కాలంలో 4412 ఎఫ్ఎస్సి, 2, 535 యాడింగ్, ప్రజా పాలన 2,490, అనేక డిలేషన్స్, ఎలక్షన్ వర్క్ బిఎల్ఓస్ ట్రైనింగ్, సాధారణ పనులు అనేకం, 310 పెండింగ్ పనులు పూర్తి చేసి జిల్లాలో నెం 1 స్థానంలో పెనుబల్లిని నిలబెట్టామని తెలిపారు. అంతే కాకుండా రేషన్ షాపుల తనిఖీ, హాస్టల్ ల పరిశీలన వంటివి చేపట్టానని తెలిపారు. పెనుబల్లి మండల తహసిల్దార్ గా ఛార్జ్ తీసుకున్న ప్రారంభంలో కొన్ని విమర్శలు ఎదురుకొన్నానని వాటిని దాటి



ఇప్పుడిప్పుడే అన్ని సర్దుకుని స్టాఫ్ తో సహా అందరూ.. అందరిని అర్ధం చేసుకుంటున్న సమయంలో బదిలీ అవడం బాధిస్తుందని ఆవేదన చెందారు. పై అధికారుల ఆదేశాలను పాటిస్తూ విధి నిర్వహణలో సెలవు దినాలలో సిబ్బందిని ఒప్పించి పనులు పూర్తి చేసి సేవలు చేశామని అన్నారు. సిబ్బంది కొరత వున్నా దానిని అధికామించి పనులు పూర్తి చేస్తుమని అందుకు కార్యాలయ అధికార సిబ్బంది సహకారం అందించారని కొనియాడారు. అధికార దర్పం చూపించకుండా శాఖ పరమైన సేవల కోసం కార్యాలయం వద్ద వచ్చి వేచి చూసే ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి సమస్యలు అడిగి తెలుకుని సేవలను అందించామని అన్నారు. కొందరు అపార్థం చేసుకున్నారని విచారం వ్యక్తం చేశారు. నా పని తీరుని కొందరు అపార్థం చేసుకుని తన పై ఉన్నతాధికారులకు తప్పుడు పిర్యాదులు చేయడం దురదృష్టకరమని అన్నారు. మరి కొన్ని నెలలు మాత్రమే సర్వీస్ ఉన్న సమయంలో ఇటువంటి పరిణామం ఎదురవడం బాధిస్తుందని వివరించారు. ప్రజలతో కలిసి నిజాయితీగా సేవలు అందిస్తున్న అధికారిపై తప్పుడు ఆరోపణలు, పిర్యాదులు చేయడం, బదిలీ వడం ఏమిటని బాహాటంగానే కొంతమంది ప్రజానీకం ఆశ్చర్యానికి లోనవుతున్నారు.తహసిల్దార్ నారాయణ మూర్తి స్థానంలో శ్రీనివాస్ యాదవ్ పెనుబల్లి మండల తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టనున్నారు.

# శ్మశాన వాటికకు రహదారి ఏర్పాటు చేసేవరకు సిపిఐ(ఎం) పోరాడుతుంది

**-శ్మశానానికి రహదారి లేక నరకం చూస్తున్న పేద ప్రజలు**
**-అధికారం అండతో పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్న కబ్జాదారులు**
**-కబ్జాదారుల కొమ్ము కాస్తున్న పాలకులు**
**-పేద ప్రజలు ఇబ్బందులను పట్టించుకోని అధికారులు**
**-సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**వైరా సూర్య ఆర్ సిః**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ బజార్ శ్మశాన వాటికకు రహదారి లేక పేద ప్రజలు నరకం అనుభవిస్తున్నారని, పేద కుటుంబంలో మరణం సంభవిస్తే బంధువులు చందాలు వేసుకొని దహన సంస్కారాలు చేయాల్సిన దుస్థితిలో హనుమాన్ బజార్ పేద ప్రజలు బ్రతుకుతున్నారని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శనివారం సిపిఐ(ఎం) వైరా శాఖ ఆధ్వర్యంలో హనుమాన్ బజార్ స్మశాన వాటికకు బౌండరీలు ఏర్పాటు చేసి శాశ్వతంగా రహదారి నిర్మించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రజలు వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం మున్సిపాలిటీ కమిషనర్ గురులింగంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ హనుమాన్ బజార్ స్మశాన వాటికకు రహదారి లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎవరికైనా మరణిస్తే స్మశాన వాటికకు వెళ్ళటానికి రహదారి లేక ముండ్ల కంప చెట్లను తొలగించడానికి జేసీబీ వాడాల్సి వస్తుందని, పేద కుటుంబంలో మరణం సంభవిస్తే చందాలు వేసుకొని దహన సంస్కారాలు చేయాల్సిన దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రిపూట మరణం సంభవిస్తే దహనం చేయడానికి మోకాళ్ళ లోతు బురద, ముళ్ళ కంపతో కుటుంబ సభ్యులు నరకం చూడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదల కష్టాలు పాలకులకు పెట్టడం లేదని, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని కబ్జాదారులు పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పాలకులు, అధికారులు కబ్జాదారుల కొమ్ముకాస్తున్నారని, రెవిన్యూ అధికారులు గతంలోనే సర్వే చేసి బౌండరీలు ఏర్పాటు చేసినా మున్సిపాలిటీ అదికారులు శాశ్వతంగా హద్దులు నిర్ణయించి రహదారి ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే మున్సిపాలిటీ అధికారులు స్పందించి స్మశాన వాటికకు హద్దులు నిర్ణయించి శాశ్వత రహదారి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హనుమాన్ బజార్ స్మశాన వాటిక సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పోరాడుతుందని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ కమీషనర్ గురులింగం స్పందిస్తూ శ్మశాన వాటికను సందర్శించి సమస్యను పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు గుడిమెట్ల రజిత, పైడిపల్లి సాంబశివరావు, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, బాజోజు రమణ, వైరా శాఖ కార్యదర్శి ఓర్సు సీతారాములు, మాడపాటి వెంకటేశ్వరరావు, అమరనేని కృష్ణ, సుకల వేంకటేశ్వరరావు, వల్లేపు కొండలు, దేవళ్ళ క్రిష్ణ, వల్లేపు రాము, దుగ్గిరాల సామేలు, దుగ్గిరాల జాకోబ్, దుగ్గిరాల బాలస్వామి, బత్తుల ప్రమీల, భూక్యా విజయ, మాడపాటి సుజాత, దేవళ్ళ మంగ, మాడపాటి రామారావు, దండిగిరి వెంకటేష్, వేముల గోపి, ఉప్పు రాజేశ్వరి, వేముల భూలక్ష్మీ, సైదమ్మ, భైరవ వెంకటేశ్వర్లు, కిన్నెర మోతి తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం నుండి శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి శరన్నవ రాత్రి మహోత్సవములు ప్రారంభం

**-వివిధ గ్రామాల నుండి అనేక మంది భక్తులు నడుమ ఈ ఉత్సవాలు ప్రారంభం**
**-శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి దేవస్థానం ఆలయ వ్యవస్థాపకులు మేచర్ల నాగమల్లేశ్వరరావు మాణిక్యం దంపతులు వెల్లడి**





**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 20 :**

మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పి క్రాస్ రోడ్ తిరువూరు వెళ్లే రోడ్డు ప్రక్కన శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి శరన్నవ రాత్రి మహోత్సవ వేడుకలను సోమవారం నుండి శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి దేవస్థానం ఆలయ వ్యవస్థాపకులు మేచర్ల నాగమల్లేశ్వరరావు మాణిక్యమ్మ దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుపుకోవడానికి సర్వ సిద్ధం చేస్తున్నట్లు వారు తెలిపారు ఈ సన్నిధికి చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులే కాకుండా వేరే జిల్లాల నుండి వేరే మండలాల నుండి అనేక ప్రాంతాల నుండి అనేక మంది భక్తులు శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారిని దర్శించుకుని వారు ఏమైతే మ్రొక్కులు మొక్కుకున్నారోఅవి తప్పకుండా ఈ తల్లి వారికి అట్టి మ్రొక్కులు నెరవేర్చే విధంగా సహాయ పడుతుందని భక్తులు పూర్తి విశ్వాసం అంతే కాకుండా ప్రతిరోజు ఈ క్రింద విధంగా పూజా కార్యక్రమాలు జరుపబడతాయని వ్యవస్థాపకులు తెలిపారు అమ్మలను కన్న ఒక అమ్మ జగజ్జనని జగన్మాత ఆదిపరాశక్తి ముగ్గురమ్మలమ్మ మూల పుటమ్మ శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అమ్మవారి దేవి శరన్నవరాత్రుల మహోత్సవములు (బతుకమ్మ ఉత్సవాలలు)లలో భాగంగా ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు అమ్మవారికి అభిషేక అలంకార పూజ ఉదయం 8 గంటలకు గణపతి పూజ పుణ్యా వచనం అఖండ దీపారాధన అంకురార్పణ కలశ స్థాపన పూజ మండపరాధన శ్రీ చక్రార్చన చండీ పారాయణం నీరాజనం మంత్ర పుష్పములు తీర్థ ప్రసాద వినియోగం సాయంత్రం 6 గంటలకు శ్రీ గాయత్రీ దేవి సహస్ర కుంకుమార్చన అన్నపూర్ణాదేవి శాస్త్ర కుంకుమార్చన శ్రీ దుర్గాదేవి అష్టోత్తర పూజ శ్రీ మహిషాసుర మర్దనీ దేవి పూజ నీరాజనం మంత్ర పుష్పములు తీర్థప్రసాద వినియోగం అలానే కాకుండా ఈ నవరాత్రులలో ప్రతిరోజు చండీ పారాయణం శ్రీ లలిత సహస్రనామ ఉచ్చరణ కుంకుమ పూజ సాయంత్రం పంచ హారతులు అమ్మవారికి మంత్ర పుష్పం నీరాజనం తీర్థప్రసాద వినియోగం నిర్వహించబడునని వారు తెలిపారు అందులో భాగంగా ఈ 11 రోజులు బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు సాయంత్రం శ్రీ మారెమ్మ అమ్మవారి దేవాలయం వద్ద మహిళా భక్తులచే బతుకమ్మ నృత్య ప్రదర్శన నిర్వహించబడ తాయని ఆలయ వ్యవస్థాపకులు తెలిపారు కల్లూరు పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు యావన్మంది భక్తులు దేవి శరన్నవ రాత్రుల మహోత్సవములు మరియు బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షములకు ప్రతి ఒక్కరూ భక్తులు పాత్రులు కావాలని దేవస్థానం ఆలయ వ్యవస్థాపకులు మేచర్ల నాగమల్లేశ్వరరావు మాణిక్యం దంపతులు భక్తులను కోరారు ఇదిలా ఉండగా విజయదశమి (దసరా పండుగ) అనంతరం మహిళా భక్తులు చేత మంగళ వాయిద్యాలు మేళ తాళాలు నడుమ శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి దేవాలయం నుండి బతుకమ్మ ఊరేగింపు కార్యక్రమం కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని అలానే కాకుండా ఈ ఉత్సవాలు 11 రోజులు పాటు జరుగుతాయని దేవస్థానం ఆలయ వ్యవస్థాపకులు నాగమల్లేశ్వరరావు మాణిక్యం దంపతులు మీడియాతో అన్నారు.

## తహసిల్దార్‌కు వినతి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 20 :**

రైతు సమస్యల పై కల్లూరు తహసిల్దార్ పులి సాంబశివుడు కి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కల్లూరు డివిజన్ నాయకులు ఏ వెంకన్న మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతులకు యూరియా అందించటంలో పూర్తి స్థాయిలో విఫలమైందని, వెంటనే రైతులకు సరిపడా యూరియా అందించాలని, విదేశాల నుండి దిగుమతి చేసుకున్న పత్తికి సుంకాలు విధించాలని, వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం వెంటనే రైతులకు చెల్లించాలని, ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తదితర డిమాండ్ల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కే పుల్లారావు, డివిజన్ నాయకులు జె మాల్యాద్రి, జె పరిమళ, ఎ సరోజినీ, ఎన్ మంగయ్య ,హమాలీ సంఘం నాయకులు అంజన్ రావు, కోటేశ్వరావు, ప్రభు, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**-ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత**



**వైరా సూర్య ఆర్సి ః-**

తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా ప్రజలందరికీ ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత శుభాకాంక్షలు తెలిపారు పుట్టింటికి చేరిన ఆడబిడ్డలు తీరొక్క పూలతో బతకమని పేర్చి ఆడుతూ పాడుతూ ఆనంద ఉత్సవాలు నడుమ జరిగి బతుకమ్మ వేడుకలు పల్లెల్లో పట్టణాల్లో ప్రత్యేకత ను చాటుతాయని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ తొమ్మిది రోజులు పాటు సాగే ఉత్సవాలు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సాంస్కృతిక సంబరం గొప్పగా వెల్లివిరుస్తుందని తెలిపారు. బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి పెద్ద పీట వేసింది అన్నారు. దాదాపు 350 కోట్ల రూపాయల ఖర్చుతో కోటి మంది ఆడబిడ్డలకు ఆనాడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక తయారుచేయించిన కోటి చీరలను బతుకమ్మ కానుకగా అందించి ఆడబిడ్డలను గౌరవించుకున్నామని అన్నారు. ప్రజల జీవనంలో భాగమైన బతుకమ్మ కండంతరాలుగా విస్తరించి తెలంగాణ సంస్కృతిని విశ్వయాప్తం చేసిందన్నారు. వైరా శిరిడి సాయిబాబా మందిరంలో బతుకమ్మ పండుగను జరుపుకునేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసిందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు ఎంగిలిపువ్వు బతుకమ్మతో ఈరోజు నుండి బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆమె పేర్కొన్నారు .ప్రజలను సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో దీవించాలని ప్రకృతి దేవత బతుకమ్మను ప్రార్థించారు.

## ఆ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**వైరా రూరల్(సూర్య న్యూస్):-**

తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతిక కు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ ముందస్తుగా మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. శనివారం వైరా మండల పరిధిలోగల పాలడుగు,తాటిపూడి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులు ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు,విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి పాఠశాల ఆట స్థలంలో వృత్తాకారంలో బతుకమ్మ ఆటను ఆడి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు తెలంగాణ రాష్ట్రం నిలయమైందని, రంగురంగుల పూలను బతుకమ్మ గా పేర్చి గౌరమ్మను పెట్టి బతుకమ్మ ఆటను ఆడడం మన అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కారుమంచి దయాకర్,పి.రామచంద్రయ్య, ఎన్ .అప్పమ్మ,ఎన్. విజయలక్ష్మి,బి.రమేష్,శ్రీదేవి, అంగన్వాడి టీచర్లు ,పాఠశాలల స్కావెంజర్లు,విద్యార్థిని తల్లిదండ్రులు,గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగాపసుమర్తి పద్మవిహాన్ జన్మదిన వేడుకలు

**-జన్మదిన సందర్భంగా వాటర్ ప్యూరిఫైయర్, ఆఫీస్ టేబుల్, స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన**

**-ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి**

**-"దోసపాటి శ్రీనివాసరావు"**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 20 :** మూడవ జన్మదిన సందర్భంగా కల్లూరు ఎంపీడీవో ఆఫీస్ లో వాటర్ ప్యూరి ఫైయర్ కల్లూరు పట్టణంలోని కలాలి వాడ, శాంతినగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ ఆఫీస్ టేబుల్ ను బహు కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు కుంచాల గురవయ్య, కనకపుడి జయరాజు,ఉబ్బన రాంబాబు, బొల్లం ఉపేందర్ గౌడ్, కొత్తపల్లి వీరేంద్ర, గుమ్మడిదల ప్రవీణ్ ఖమ్మంపాటి వెంకట్, మాజీ ఎంపీటీసీ గోపిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ వి ఎం సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** స్థానిక శ్రీనివాస్ నగర్ లో గల ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో బతుకమ్మ దసరా సంబరాలు చాలా ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాఠశాలకు రావడం జరిగింది. వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించుకొని తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ కిషోర్ కొండ శ్రీధర్ రావు ఉమా కిషోర్ పాల్గొని,మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ పండుగకు చాలా ప్రాముఖ్యం ఉందని,ఈ కాలంలో దొరికే వివిధ రకాల పూలను వాటి ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లుతూ,అందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దీనికి ప్రతీకగా చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందని, దానికి అనుగుణంగా రావణవధ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు చేసిన నృత్య ప్రదర్శనలను అందర్నీ ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య యూరియా పంపిణీ



**బోనకల్ సూర్య(మేజర్ న్యూస్):** మండలంలోని రావినూతల సహకార సంఘంలో పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య రైతులకు శనివారం యూరియా బస్తాలను పంపిణీ చేశారు. అట్టి సహకార సంఘానికి 323 బస్తాలు వచ్చాయి. వారం రోజుల క్రితం నుండి సహకార సంఘ పరిధిలోని గ్రామాల రైతుల నుండి ఆధార్ కార్డులను సహకార సంఘం అధికారులు సేకరించారు. యూరియా కోసం రావినూతల, ఆళ్ళపాడు గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు సహకార సంఘానికి చేరుకోవడంతో క్యూ లైన్ లో రైతుల మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆధార్ ఆధారంగా కాకుండా, పంటలను సాగుచేసిన విస్తీర్ణం ద్వారా యూరియా పంపిణీ చేయాలని రైతులు కోరారు. పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఘర్షణలకు తావు లేకుండా స్థానిక ఎస్సై పొదిల వెంకన్న పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేశారు.

## జిల్లాలో విద్యుత్ కనెక్షన్ లేని ఇళ్లు లేకుండా చూడటమే లక్ష్యం

**-పీయం జూగా పథకం లో నెలాఖారు నాటికి పూర్తి చేస్తాం**

**-జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ.శ్రీనివాసచారీ**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో విద్యుత్ కనెక్షన్ లేని ఇళ్లు లేకుండా చేయటమే ప్రభుత్వ లక్ష్యమని విద్యుత్ శాఖ ఎస్.ఈ.ఇనుగుర్తి శ్రీనివాసచారీ పేర్కొన్నారు. మండలం లోని తిరుమలాపురం లో అంగన్వాడీ కేంద్రం కు జూగా పథకం కింద విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేశారు.శనివారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో ఎస్సీ, ఎస్టీ లు విద్యుత్ కనెక్షన్ లేని వారికి ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు.సర్వీస్ లేని వారి ని గుర్తించి అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.విద్యుత్ లేని ఇళ్లు లేకుండా చేసి జిల్లా ను ఆదర్శంగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జన జీవనం కు దూరంగా ఉన్న వారిని గుర్తించి వారికి విద్యుత్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. అవసరమైన చోట ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్ ను అందించునున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 149 కనెక్షన్ల అవసరమని గుర్తించినట్లు తెలిపారు. ఖమ్మం డివిజన్లో 16, అమ్ము రూరల్ డివిజన్లో 12, సత్తుపల్లి డివిజన్లో ఏడు గ్రామాలను గుర్తించినట్లు తెలిపారు. సర్వీసు లేని ప్రతి ఒక్కరికి సర్వీసును అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈఈ లు చింతమల్ల నాగేశ్వరరావు బద్రుపవర్,ఏడీలు చక్రవర్తి, కోకియనాయక్,ఏ ఈ రామారావు సిబ్బంది పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలలో తేలియాడిన త్రివేణి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు చేత బతుకమ్మ తయారు చేయించి ఆడించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తన సందేశంలో సాక్షాత్ దుర్గామాతకు ప్రతిరూపంగా పెద్దమ్మ తల్లిగా భావించి తెలంగాణ ప్రజలు తొమ్మిది రోజులపాటు ఎంతో ఘనంగా ఆరాధించేటువంటి బతుకమ్మ యొక్క ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. విజయదశమి, దసరా, బతుకమ్మ పండుగ మొదలైన పేర్లతో పిలిచే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మని ఇది తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ పల్లె పల్లెనా ఎంతో ఘనంగా జరుగుతాయని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు పండుగలు యొక్క గొప్పతనము ఇవన్నీ విద్యార్థులకు విద్యార్థులకు తెలియజేయడం కోసమే పాఠశాలలో బతుకమ్మ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు బతుకమ్మలు తయారుచేసి బతుకమ్మ పాటలు పాడుతూ చక్కని నృత్యాలతో పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైరా మండలం కు తక్షణమే 500 మెట్రిక్ టన్నుల యూరియా అందించాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**వైరా రూరల్(సూర్యన్యూస్):-** ఇరవై వేల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేసిన వైరా మండలం కు కేవలం 60 టన్నులు యూరియా అధికారులు కేటాయింపులు చేస్తే వరి పంట పై తీవ్ర ప్రభావం చూపుతుంది అని వైరా మండలం కు తక్షణమే 500 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. వైరా మండలం లో వరి సాగు నాట్లు కాకుండా అధిక విస్తీర్ణంలో వెదజల్లే పద్ధతి రైతులు అనుసరించడం వల్ల ఏకకాలంలో యూరియా డిమాండ్ పెరిగింది అని అన్నారు, వరి సాగు విస్తీర్ణం దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా పెంచాలి అని అన్నారు. వరి పంట చివరి దశలో యూరియా వాడకం అవసరం ఉందని జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి యూరియా సకాలంలో అందించాలి అని కోరారు, మండల వ్యవసాయ అధికారులు, సోసైటి అధికారులు ముందస్తు గా వైరా లో యూరియా సరఫరా కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటు చేయడం వల్ల భారీ క్యూలైన్లలో రైతులు నిలబడటం లేదని అంతమాత్రాన యూరియా కొరత ఎక్కువ లేదని సరఫరా తక్కువ చేయకుండా సాగు విస్తీర్ణం మేరకు యూరియా సరఫరా పెంచాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు గొల్లపూడి హరినాథ్, కామినేని రవి, ఎస్ కె సైదులు , అమరేంద్ర, బండి గోపాలకృష్ణ, శ్రీనివాసరావు , సామినేని గోవిందరావు, సందీప్,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 21 సెప్టెంబర్ 2025

## గుర్తు తెలియని మృత దేహానికి అంత్య క్రియలు నిర్వహించిన అన్నం సేవా ఫౌండేషన్

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):



ఇటీవల ఖమ్మం రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని యువకుడు రైలు కిందపడి మృతిచెందగా మృతదేహాన్ని ఖమ్మం రైల్వే పోలీస్ వారు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరిచినారు మూడు రోజులు దాటిన మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాథ శవంగా భావించి రైల్వే పోలీస్ వారు అన్నం ఫౌండేషన్ కి అంత్యక్రియలు చేయమని సమాచారం ఇవ్వగా అన్నం ఫౌండేషన్ మార్చురీ వద్దకు చేరుకొని రైల్వే పోలీసులు మార్చురి సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఖమ్మం నగరంలోని బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## ఊడలకు దక్కిన అరుదైన గౌరవం

### –"జిల్లా మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి ఉపాధ్యక్షులుగా ఊడల ఎంపికలి –కార్యదర్శిగా,వజీర్మియా



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 20 :

జిల్లా మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఉపాధ్యక్షులుగా ఊడల కృష్ణ కార్యదర్శిగా వజీర్మియా లు ఎన్నికయ్యారు శనివారం ఖమ్మంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా సభలు ఖమ్మంలో అంబేద్కర్ భవన్లో జరిగాయి ఈ మహాసభలో వారిని ఎంపిక చేశారు జిల్లా కార్యవర్గ సభ్యులుగా చింతపల్లి, శ్రీను ,కౌన్సిల్ సభ్యులుగా యశోద, అంజలి ,సీతమ్మలను ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు .నూతన ఎన్నికైన వారికి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్ రావు మండల పరిధిలోని ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాలు వారికి ధన్యవాదములు తెలిపారు. వీరు వెనుక పట్ల పలువురు హర్షవర్ధన్ చేస్తున్నారు.

## కల్లూరు తెలంగాణ గ్రామర్ పాఠశాలలో అంబరాన్నంటుతున్న బతుకమ్మ సంబరాలు

కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 20 :




తెలంగాణ గ్రామర్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. విద్యార్థినీలు సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలు అలంకరించి, పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహంగా పాటలు పాడుతూ ఆడిపాడారు. గురువులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ పాల్గొని వేడుకను ఆనందభరితంగా మార్చారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక. ప్రకృతి, పూలు, సోదర భావం, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడంలో ఈ వేడుకలు ప్రత్యేకమైన స్థానం కలిగి ఉన్నాయి. చివరగా అందరూ కలిసి బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ, పూల సువాసనల మధ్య సంతోషంగా వేడుకలను ముగించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జానిమియా కరస్పాండెంట్ రంజిత్ రెడ్డి అకడమిక్ డైరెక్టర్ కేశవ రావు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి సర్కార్ పెన్షన్ దారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### – ఎమ్మార్పీఎస్ రఘునాథపాలెం మండల అధ్యక్షులు మంద గోపాల్ రావు

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)




రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెన్షన్ పెన్షన్లు అమలు చేయటంలో అలసత్వం వీడి తక్షణం పెంచి ఇస్తామన్న పెన్షన్లను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రఘునాదపాలెం మండల అధ్యక్షులు మంద గోపాల్ రావు డిమాండ్ చేశారు. శనివారం రఘునాదపాలెం మండలం మంచుకొండ పంచాయతీ కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఉన్న పెన్షన్లను పెంచి ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పెంచి ఇస్తామన్న పెన్షన్లను పెంచి ఇవ్వకుండా అలసత్వం వహించడం సరైంది కాదని అన్నారు. రాష్ట్రంలోని వృద్ధులు వితంతువులు వికలాంగులు ఆసరా పింఛన్దారులకు 20 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పెంచి ఇస్తామన్న పెన్షన్లను అమలు చేయకపోవడం నిరసిస్తూ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు పంచాయతీ అధికారులకు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. వృద్ధులు వితంతువులు వికలాంగులు ఆసరా పెన్షన్ దార్లకు తక్షణమే పెన్షన్లు వికలాంగులకు రూ.4000 నుండి రూ.6000 వరకు వితంతువులకు రూ.2000 నుండి రూ.4000 వరకు మరియు చేయూత ఆసరా పింఛన్లు పెంచి ఇవ్వాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తప్పదని పెన్షన్ల అమలు విషయంలో కొత్త పెన్షన్లు ఇవ్వటంలో అలసత్వం వహిస్తే వికలాంగులు వృద్ధులు వితంతువులు మరియు ఆసరా పెన్షన్ దారుల ఆగ్రహానికి గురికాక తప్పదని, అతి త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ దారులు మంద పిచ్చయ్య మాదిగ, మంద గురవయ్య మాదిగ, మంద భాస్కర్ మాదిగ, కోట సైదులు మాదిగ, మంద లింగయ్య మాదిగ,దంతాల రామకృష్ణ, బాలమ్మ, తగరం పుష్పమ్మ, లింగమ్మ, వెంకటరమణ, సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చండి... బెల్లంకొండ

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



కాంగ్రెస్ పాలకులు ఎన్నికల ముందు ఈ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ కొణిజర్ల మండల ఇంచార్జ్ బెల్లం కొండ రవి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత మూడు ఏళ్ల నుండి ఆసరా పింఛన్లు మంజూరు చేయలేదని దానికి నిరసనగా అర్హత కలిగిన పెన్షన్ దారులతో మండల లోనే పలు గ్రామపంచాయతీ కార్యాలయాలను ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో శనివారం ముట్టడించారు.వృద్ధులు వితంతువులు, వికలాంగులు , ఒంటరి మహిళలు, చేనేత పించన్ల మంజూరు విషయంలో జాప్యం చేస్తున్నారని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రస్తుతం వచ్చే పెన్షన్లను పెంచుతూ వికలాంగులకు 6వేలు ఇతర పెన్షన్లకు దారులకు 4వేలు చొప్పున ఇస్తానని చెప్పిన మాటను కట్టుబడాలన్నారు. చిన్న మొనగాల పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను ఆయా పంచాయతీ కార్యదర్శులకు అందించారు.ఈ ముట్టడి కార్యక్రమం లో ఎంఆర్పిఎస్ పి మండలు అధ్యక్షులు ఇలారపు మురళి మాదిగ , ఎంఎస్పి చాట్ల భాస్కర్, అధికార ప్రతినిధి ద్వారపూడి బిక్షం, కొర్ల కంటిరవికుమార్, వి హెచ్ పి ఎస్ మండల కార్యదర్శి ముత్యాలరావు సురేష్,పల్లె పోగు ఉదయ్ చారి కంసటి వెంకన్న, రాంబాబు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ రిలీవింగ్ పోస్టును రద్దు చేయాలి

### – ఎంఈఓకి వినతి పత్రం అందజేత.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



ఉపాధ్యాయ రిలీవింగ్ నిలుపుదల కోరుతూ మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. పెనుపల్లి మండలం వియం బంజర్ గ్రామంలోని ఎంపీపీ ఎస్ వి ఎం పాఠశాలలో 23/04/2025 నాటికి 45 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు.

బడిబాట కార్యక్రమంతో విద్యార్థుల సంఖ్య 93 కి చేరింది. వరుసల కారణంతో విద్యార్థుల సంఖ్యలో స్వల్ప మార్పులు జరిగి ఒక ఉపాధ్యాయ పోస్టు సర్ ప్లస్ గా గుర్తించి ఎంపీ యుపిఎస్ ఉప్పల చిలక, పెల్లికి సర్దుబాటు చేసారు. వలస వెళ్ళిన వారు తిరిగి రావడంతో విద్యార్థుల సంఖ్య 93 కు చేరుకుంది. సర్దుబాటు నిబంధనల ప్రకారం నలుగురు ఉపాధ్యాయులు అవసరం ఉంది. విద్యార్థులు శ్రేయస్సు దృష్ట్యా రిలీవింగ్ రద్దుచేసి తమ నాలుగవ ఉపాధ్యాయుని పోస్టు తమ వద్దనే ఉంచవలసిందిగా ప్రధాన అధ్యాపకురాలు పద్మావతి వినతి పత్రంలో కోరారు.

## యుపిఎస్ గుంటుపల్లి గోపవరం పాఠశాలకు ప్రొజెక్టర్ బహూకరణ చేసిన సొసైటీ చైర్మన్- సాంబశివరావు.





ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

మండల పరిధిలోని గుంటుపల్లి గోపవరం యుపిఎస్ పాఠశాలకు 60 వేల రూపాయల విలువ గల ప్రొజెక్టర్, మల్టీమీడియా స్పీకర్ ను శనివారం అయ్యావారిగూడెం సొసైటీ చైర్మన్ అనుమోలు. సాంబశివరావు తన సతీ మణి సుశీల జ్ఞాపకార్థం మండలం విద్యాశాఖ అధికారి బి. మురళీమోహన్ చేతుల మీదుగా పాఠశాలకు అందజేసి, ప్రారంభించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సందీప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి బి.మురళీమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు డిజిటల్ తరగతులను విద్యార్థులు మంచిగా ఉపయోగించుకోవాలని, భవిష్యత్తులో డిజిటల్ యుగంగా మారుతుందని దానిలో ఉన్నటువంటి మంచిని గ్రహించి విద్యార్థులు అభివృద్ధి చెందాలని కోరారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుటకు గ్రామస్తులు కూడా కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. దాత సాంబశివరావు మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ పాఠశాల కోసం మరెన్నో కార్యక్రమాలు చేయ దానికి నేను ముందు ఉంటానని తెలియజేశారు. అనంతరం దాతను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాదు వెంకమ్మ కాంప్లెక్స్ సెక్రెటరీ అనుమోలు కోటేశ్వరరావు మాజీ సర్పంచులు కోట శ్రీనివాసరావు సామినేని హనుమంతరావు, ఉపాధ్యాయిని జయంతి, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ: ప్రధానోపాధ్యాయురాలు సోనియా డేనియల్



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..

తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకుఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రధానోపాధ్యాయురాలు దార సోనియా డేనియల్ అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలోని విద్యావికాస్ విద్యానికేతన్ పాఠశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ పల్లె జీవితాన్ని,ప్రకృతి రమణీయతను ఆవిష్కరించేలా పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని తెలిపారు.ఉపాధ్యాయురాళ్లు అంతా ఒక్కచోట చేరి వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి,పూజలు చేశారు.బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు.విద్యార్థులు సైతం సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.విద్యార్థుల వస్త్రాలంకారణ ఆకట్టుకుంది.అనంతరం బతుకమ్మలను ఉపాధ్యాయ బృందం,విద్యార్థులతో కలిసి స్థానిక గంగాదేవి చెరువులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం దార చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయురాళ్లు ఉషారాణి,ఉష శ్రీ,నాగలక్ష్మి,వెంకట రమణ,రమణ,అశ్విని,సునీత,రాజేశ్వరరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలలో తేలియాడిన గౌతమి కాన్సెప్ట్ స్కూల్



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

పిండిప్రోలు గ్రామంలోని గౌతమి కాన్సెప్ట్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను గౌతమి కాన్సెప్ట్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు. పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ వేడుకలు పాఠశాలలో పండుగ వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ వుడుగు ఉపేందర్ ప్రారంభించి పండుగ విశిష్టతను గురించి విద్యార్థులకు వివరించారు. తెలంగాణ అస్తిత్వానికి సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని, బతుకమ్మ పండుగని తొమ్మిది రోజులపాటు జరుపుకుంటామని సూచించారు.మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తుందని, ప్రకృతిలోని పూలను దేవతగా కొలిచేటువంటి సంస్కృతి మన తెలంగాణలోనే ఉందని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.దీనిలో భాగంగా విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ నృత్యం మరియు కోలాట ప్రదర్శనలతో అందరినీ అలరించారు.ఈ కార్యక్రమంలో గౌతమి కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్ కాంపాటి బాబురావు. ప్రిన్సిపల్ వుడుగు అప్పారావు. ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 300 కోట్లు కేటాయించి నిరుపేద ముస్లిం మైనారిటీలను ఆదుకోవాలి..

**-ముస్లిం మైనారిటీల అభివృద్ధికోసం రాష్ట్రంలో రెండు కొత్త పథకాల ప్రారంభం శుభసూచికమే..**
**-పారదర్శకంగా సర్వే చేసి రాజకీయాలకతీతంగా లిఅర్హులైన ముస్లిం మైనారిటీలందరికి సంక్షేమ ఫలాలు అందేవిధంగా చూడాలి.**
**-ఆర్.పి.వి. ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి.**



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం 2 కొత్త పథకాలు ప్రారంభించడం శుభసూచకమేనని, ఈ పథకం కోసం కేవలం ?30 కోట్ల బడ్జెట్ ను కేటాయించడం బాధాకరమని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఖమ్మ%శీ% జిల్లా కేంద్రంలోని సంస్థ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో సాదిక్ అలి మాట్లాడారు. ముస్లిం మైనార్టీల ఆర్థిక ఎదుగుదల కోసం రేవంత్ సర్కార్ కేవలం 30 కోట్ల బడ్జెట్ కేటాయించడం సరికాదని, రాష్ట్రవ్యాప్తంగా 300 కోట్లు కేటాయించి వారి అభ్యున్నతికి పాటుపడాలని ఆయన కోరారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పేరుతో ఒంటరి మహిళలు, వితంతువులు, విడాకులు తీసుకున్నవారు, అనాథ మహిళలకు రూ.50,000 ఆర్థిక సాయంను ప్రతి డివిజన్, ప్రతి గడపను సందర్శింప చేయించి సర్వే ద్వారా వారికి అక్కడే 50వేల రూపాయిల చెక్ ను అందించి వారి కుటుంబాలలో రేవంతన్న వెలుగులు నింపాలని కోరారు. భర్తను కోల్పోయి బాధలో వున్న తెలంగాణ ముస్లిం మైనార్టీ ఆడపడుచు, కుటుంబ సభ్యుల సహకారం లేకపోవడం, ప్రభుత్వ కార్యాలకు, మీసేవా కేంద్రాలకు వెళ్ళలేని వారు సైతం నూటికి 99% మంది ముస్లిం మైనారిటీ మహిళలున్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని రేవంత్ సర్కార్ ప్రజాపాలనను వాస్తవ రూప పాలనను తీసుకువస్తే ముస్లిం మైనారిటీ ప్రజలలో సర్కారుపై విశ్వాసం రెట్టింపు జరిగే అవకాశం వుందన్నారు. 'రేవంతన్నా కా సహారా' కింద ఫకీర్, దూదేకుల వంటి వెనుకబడిన వర్గాలతో పాటు ముస్లిం మైనారిటీలలో అణగారిన వర్గాలు ఉన్నాయని వాటిని కూడా ఈ జాబితాలో చేర్చాలని, రూ. లక్ష గ్రాంట్తో మోపెడ్స్ అందించే ప్రకటన కూడా హర్షణీయని, అర్హులు నేటి నుంచి అక్టోబర్ 6 వరకు %న్రశీఎఎం.ఎన్రన్ర. న్రశీఱ.ఱఅ% లో దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపిన ప్రభుత్వానికి తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని, అదేవిధంగా 300 కోట్లు కేటాయించి ముస్లిం సమాజానికి ఆసరా కావాలని సాదిక్ అలి విజ్ఞప్తి చేశారు..

## శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం నిర్వహణలో రాజకీయ జోక్యం తగదు

**- భక్తుల విశ్వాసాన్ని కాపాడాలి**
**- కేరళ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తగదు**
**- ఆధ్యాత్మిక అయ్యప్ప సేవా సంస్థలను భాగస్వామ్యం చేయాలి**
**- ఏ బి ఏ పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు : టి వి పుల్లంరాజు**



ఖమ్మం (సూర్య బ్యూరో):

శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామివారి నిత్య కైంక ర్యాలు ఆచార వ్యవహారాలలో రాజకీయ జోక్యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, అయ్యప్ప స్వామి పై భక్తుల విశ్వాసాన్ని రాజకీయాలతో ముడి పెట్టవద్దని అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ ఏ బి ఏ పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు టి వి పుల్లంరాజు శుక్రవారం కోరారు. శు క్రవారం ఆయన మీడియాతో మాటా డారు. 2018 వ సంవత్సరంలో సుప్రీం కోర్టు తీర్పు తర్వాత సంబంధిత కార్యకలాపాలన్నీ అనవసర రాజకీయ జోక్యంతో కొనసాగుతున్నాయని ఈ చర్య ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అయ్యప్ప స్వామి సమాజాన్ని భక్తులను ఆందోళనకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వం ట్రావెన్ కోర్ ట్రస్ట్ బోర్డ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20వ తేదీ శనివారం శబరిమల పంబ వద్ద అగోలా అయ్యప్ప సంగమం నిర్వహించడాన్ని స్వాగతించారు. ట్రావెన్కోర్ దేవశ్వం బోర్డు 75 వ వార్షికోత్సవ వేడుకలు విజయవంతం కావడానికి ఏబీఏపీ కృషి చేస్తుందన్నారు. ఈ సంగమం నిర్ణయంతో అయ్యప్ప భక్త సమాజం మొత్తాన్ని ఒకే చోట చేర్చి భక్తుల అభిప్రాయాలను ఫిర్యాదులను విని వారి ఆకాంక్షలను చర్చించి నెరవేర్చడానికి ఒక వేదికగా మారుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు ట్రావన్ కోర్ దేవస్వం ట్రస్ట్ బోర్డు ఆధ్యాత్మిక సేవా సంస్థలు, ట్రస్ట్ వాటాదారులతో చర్చించి నిర్ణయించాలని కోరారు. ప్రభుత్వం, దేవస్థానం బోర్డు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోరాదని అభిప్రాయపడ్డారు . ట్రావెన్కోర్ దేవశ్వం బోర్డ్ (టిడిబి )ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహించడానికి కేరళ ప్రభుత్వం ,ట్రస్ట్ బోర్డు సభ్యులు , అధికారులు , ఆధ్యాత్మిక సేవా సంఘాలతో కలిపి వేయి మందితో కమిటీ ఏర్పాటు చేశారని ప్రపంచవ్యాప్తంగా మూడు వేల మంది డెలిగేట్స్ తో నిర్వహించే ఈ ఆధ్యాత్మిక వేడుకలకు అందిన ఆహ్వానంతో సమావేశానికి హాజరుకానున్నట్లు తెలిపారు.

ఈ ప్లాటినం జూబ్లీ వేడుకలతో అయ్యప్ప భక్త సమాజం కోరుకునే విలువైన ఆధ్యాత్మిక సాంప్రదాయాలను గౌరవించే విధంగా శబరిమల ఆచార వ్యవహారాలకు భంగం వాటిల్లకుండా సరైన నిర్ణయాలు తీసుకొనుటకు వేదిక కావాలని ఆకాంక్షించారు.

## చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తిరుమలా యపాలెం మండల పరిధిలోని గోల్ తండా లో వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం గ్రామపం చాయతీ కి వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కందికట్ల విజయ మాదిగ మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధుల వితం తువుల పెన్షన్లు 2000 నుండి 4000కు .వికలాంగుల. పెన్షన్లు 4000 నుండి 6000 కు, పూర్తిస్థాయిలో కండరాల్లో క్షీణించి మంచానికి పరిమితమైన వికలాంగులకు నెలకు 15 వేల పెన్షన్ ఇవ్వాలని అలాగే నూతన పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో రాబోవు కాలంలో వృద్ధులు వితంతువులు వికలాంగులు మీకు రాజకీయంగా పుట్టగతులు లేకుండా చేయడానికి గ్రామస్థాయి నుండి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షురాలు హజీరా భారతి, మండల నాయకురాలు ఎస్టి సైదాబీ, తిరుమలయపాలెం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్ మాదిగ . ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మాగి వెంకన్న వంగూరు వెంకన్న. చేయూత పెన్షన్ దారులు వికలాంగులు చేనేత కార్మికులు గీత కార్మికులు పాల్గొన్నారు.

# పూర్ణ చంద్ర రెడ్డి పై ఆరోపణలు సరికాదు -మండల కాంగ్రెస్ కమిటీ

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



భీమవరం గ్రామానికి చెందిన యరమల పూర్ణచంద్రారెడ్డి పై సిపిఎం మండల కమిటీ చేస్తున్న ఆరోపణలు నిరాధారం అని ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ ఖండించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యరమల పూర్ణచంద్రారెడ్డి పై సిపిఎం పార్టీ సంవత్సరాలకొద్దీ, చేసినటువంటి ఆరోపణలు అవాస్తమని అన్నారు. భీమవరం గ్రామాన్ని కొన్ని లక్షల రూపాయల తో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన సంగతి ఆ గ్రామ ప్రజలకు తెలుసని, అన్నారు. ఓ భూమి వివాదంలో ప్రతిరోజు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి భూమి ఆక్రమణకు గురైందని అధికారులపై ఒత్తిడి తీసుకురావడం సరికాదని అన్నారు. ఎన్ఎస్పి కి సంబంధించిన భూమిని, రైతులు రహదారిగా ఉపయోగించుకునే భూమిని మాకు విడగొట్టి కలపాలని, సర్వే నెంబరు 190 కి చెందినటువంటి ఇద్దరు రైతులకు సంబంధించిన,భూమి మూడు ఎకరాలు 26 సెంట్లు గాను పట్టాదారు పాసుపుస్తకం లో మూడు ఎకరాల 27 సెంట్లు భూమిని అక్రమంగా నమోదు చేసుకొని ఆ భూమిని మాకు చూపించాలని అంటున్నారని, మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి భూమిని చూపించాలని అధికారులను పదేపదే అడగటం సబబు కాదని అన్నారు. ఇప్పటికైనా యరమల. పూర్ణచంద్ర రెడ్డి పై ఆరోపణలు మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు.నరసింహారావు,పిసిసి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు. వెంకటకృష్ణారావు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యన్నం. పిచ్చిరెడ్డి,గుడేటి బాబురావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాసరావు, నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, దేవరకొండ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 6 లోపు మైనార్టీలు దరఖాస్తులు సమర్పించాలి....

## జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మైనారిటీల కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన, రేవంతన్న కా సహారా పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందని, ఈ పథకాల క్రింద అందించనున్న సహాయం కొరకు జిల్లాలోని అర్హులైన మైనార్టీ మహిళలు, ఫకీర్, దూదేకులు అక్టోబర్ 6 లోపు https://tgobmms.cgg.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం క్రింద వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాధలు, అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కొరకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు సహాయం, రేవంతన్నా కా సహారా పథకం క్రింద ఫకీర్, దూదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాల కొరకు ఒక్కొక్కరికి లక్ష గ్రాంట్ అందజేయనున్నట్లు, ఇతర వివరాలకు 9704003002 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కీర్తి చక్ర అవార్డు అందుకున్న జేఎస్కే తులసీదాస్

## -హైదరాబాద్ రవీంద్ర భారతి లో అవార్డు ప్రధానం

**వైరా సూర్య ఆర్సీ :ు-**



ఖమ్మం పట్నానికి చెందిన డాక్టర్ జెట్టి శ్రీకృష్ణ తులసీదాస్ ప్రతిష్టాత్మకమైన కీర్తి చక్ర పురస్కార్ జాతీయస్థాయి అవార్డు శనివారం నాడు హైదరాబాద్ రవీంద్రభారతిలో శ్రీ గౌతమేశ్వర శ్రీ ఆర్యాణి సంస్థలు ఆధ్వర్యంలో డా. జి. వెన్నెల గద్దర్ తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ చేతులు మీదగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారత్ మాతాకు అభినందనలు సంకలన పుస్తక ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. సభ అధ్యక్షులు డా. దూడపాక శ్రీధర్ వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ కలలు సాహిత్యం ప్రాచీన కలలను వెలికి తీసే అందుకు ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం నిర్వహణలో భాగంగా అవార్డులు ప్రధానం చేయడమేనని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు కూచిపూడి నృత్యం ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో డా. వైరాగ్యం ప్రభాకర్ , ప్రముఖ కవి, విమర్శకులు, శతాధిక పుస్తక ప్రచురణ కర్త గుమ్మడి ఉజ్వల ఒమర్ ఏజాస్ ఖాన్ రచయిత, ఢిల్లీజీ తెలంగాణ ఉద్యమ జానపద కళాకారులుడా. దీటి గోపాలకృష్ణయ్య, ప్రముఖ సామాజిక కార్యకర్త, వినాయక ఫౌండేషన్ కుంచాల లావణ్య , ప్రముఖ స్త్రీ అలంకరణ నిపుణురాలు యాదగిరి శ్రీనివాస్ , సేంద్రీయ వ్యవసాయ పరిశోధన నిపుణులుడా. వికె. వికె. కళాధర రావు , ప్రముఖ యోగా గురువులుడా. పారువెల్లి దుర్గ భవాని , ఉజ్వల మణి రాయల్ , కవయిత్రి, ముఖ్య కార్యవర్గ సభ్యులు, ఆర్యాణి ఫౌండేషన్డా. టి. శ్రీధరాచార్యులు . అవిఘ్న ఆర్యాణిత,. అనుజ్ఞద్వైత తెలంగాణ ఏపీ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

**జె ఎస్ కే తులసీదాస్ కు అభినందనలు**

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త నిర్మల నిస్వార్థ వాగ్వినయ భూషిత రత్న, నవ మార్గదర్శి, ఉప పీఠాధిపతి మరియు శ్రీ.శ్రీ.శ్రీ కవితమ్మ పౌండేషన్ గౌరవ అధ్యక్షులు జె ఎస్ కే తులసీదాస్ అవార్డు రావడం పట్ల ఖమ్మం శ్రీరామ్ నగర్ వినాయక ఉత్సవ కమిటీ అభినందనలు తెలిపారు. అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో సేవలందిస్తూ ప్రవచనాలు హిందూ సాంప్రదాయ కార్యక్రమాల్లో దుర్గా పాల్గొని కార్యక్రమాలు విజయవంతంలో కళా రంగంలో మరియు సాహిత్య రంగంలో చరిత్ర రంగంలో పురాణ రంగంలో కార్యక్రమాలు చేస్తూ అనేక మన్ననాలు పొందారు. పిల్లలు సాహిత్యం సాంప్రదాయం విలువలు గౌరవం పట్ల ఉండేందుకు చిన్ననాటి నుండే పుస్తకాలు అలవాటు పట్టణం పట్ల అభిరుచులు ఉండే విధంగా పిల్లలకు ఆధ్యాత్మికమైన పుస్తకాలు అందజేస్తూ విద్యారంగంలో విద్యార్థులు ముందడుగు వేయాలని సంకల్పంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

# పింఛన్లు పెంచండి.. దివ్యాంగుల నిరసనలు

## -పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు
## -ఖమ్మం నగర పాలక కార్యాలయం ముందు
## - హెచ్ పి ఎస్. చేయూత పించిన్దారుల ఆధ్వర్యంలో మహాధర్నా




**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారంఖమ్మం నగర పాలక కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధుల వితంతువుల పెన్షన్లు 2000 నుండి 4000కు .వికలాంగుల. పెన్షన్లు 4000 నుండి 6000 కు, పూర్తిస్థాయిలో కండరాల్లో క్షీణించి మంచానికి పరిమితమైన వికలాంగులకు నెలకు 15 వేల పెన్షన్ ఇవ్వాలని అలాగే నూతన పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో రాబోవు కాలంలో వృద్ధులు వితంతువులు వికలాంగులు మీకు రాజకీయంగా పుట్టగతులు లేకుండా చేయడానికి గ్రామస్థాయి నుండి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ మహా ధర్నా అనంతరం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ అసిస్టెంట్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగులు సమస్త పెన్షన్ దారులు తంగిరాల సీతమ్మ, రాయబారపు దుర్గ, చాగంటి తిరపయ్య, కొమ్ము భద్రయ్య, సూంారపు ఉమ, ఆర్యంపుల మరియమ్మ, కొలిగపొంగు నాగమ్మ, మంగమ్మ, రమణ, ఎం ఎస్ పి. ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులతో పాటు నాయకులు తూరు గంటి రామన్న, శ్రీను, మరికంటి శేఖర్, కీసరనాగరాజు, కొర్ని శేఖర్, చాగంటి నరసింహారావు, బుట్టి నాగేశ్వరరావు, కుక్కల లక్ష్మయ్య, తిరుమల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచాలి

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం ఆసరా పింఛన్లను పెంచాలని డిమాండ్ చేస్తూ బోనకల్ మండలంలోని కలకోట గ్రామ పంచాయతీ కార్యదర్శికి పింఛన్‌దారులు శనివారం వినతి పత్రం అందజేశారు. గత 20 నెలలుగా పింఛన్లు పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ వస్తుందని దివ్యాంగులు ఆవేదన వ్యక్తం చేశారు ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగులకు రూ.6 వేలు, ఇతర పింఛన్లను రూ.4 వేలకు పెంచాలని పేర్కొన్నారు.



# స్మార్ట్ కిడ్జ్ లో అంబరాన్నంటిన బతుకమ్మ పూల సంబురం

**-చప్పట్లతో,కోలాట నృత్యాలతో ఆడి పాడిన విద్యార్థులు - తెలంగాణ పూల పండుగ బతుకమ్మలతో చిన్నారుల సందడి**









**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్ :** పూలను దేవతగా భావించి పూజలు అందించే బతుకమ్మ పండుగ సంబరాలు స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం చిన్నారుల ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులంతా సాంప్రదాయ వస్త్రధారణలో బతుకమ్మ వేడుకలలో హుషారుగా పాల్గొన్నారు. బతుకమ్మలను పలురకాల పూలతో అందంగా పేర్చి తమ తమ ఇళ్ల నుంచి ప్రత్యేక వస్త్రధారణలతో పాఠశాలకు చేరుకొని బతుకమ్మలను ఉంచి వలయాకారంగా చప్పట్ల తాళాలతో, బతుకమ్మ గేయాలతో ఉత్సాహంగా పూల సంబురాలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకంగా పరిమితమైన ఈ సంబురాలను పాఠశాలలో అంబరాన్ని అంటేలా నిర్వహించారు. కోలాటం నృత్యాలతో పాఠశాలలో హోరెత్తించారు. ఔషధ గుణాలు కలిగిన పూలను అందంగా, నేర్పుగా బతుకమ్మలను పేర్చడంతో పాఠశాల చిన్నారులు ఆనందోత్సవాలతో వేడుకలలో మురిసిపోయారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ అనాది కాలంగా తెలంగాణ గౌరవ ప్రతిష్టలను బతుకమ్మ సంబురాలు ఇనుమడింప చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆడపడుచుల, చెరువుల పండగగా బతకమ్మ వేడుకలను ప్రకృతి రమణీయతతో ఈ ఉత్సవాలను ఇంటింటా నిర్వహించుకునే పూల సంబురం తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటి చెబుతున్నదని తెలిపారు. ఔషధ గుణాలున్న పూలతో ఎంగిలిపూల బతుకమ్మతో మొదలుకొని సద్దుల బతుకమ్మ దాకా తొమ్మిది రోజులపాటు పలు రకాల ఫలహారాలతో ఒకరికొకరు ఆత్మీయంగా,సమైక్యంగా ఉంటూ తమ ఆనందాలను పంచుకునే ప్రత్యేక సంబరాలు బతుకమ్మ వేడుకలలో అందరినీ ఉత్సాహంగా ఉంచుతున్నాయన్నారు. తమ పాఠశాలలో తెలంగాణ ప్రత్యేక సంబురం బతుకమ్మ వేడుకలను నిర్వహించడం ద్వారా మన తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.











